# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ. కామ్

ఆదివారం
10.01.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



మానసాని కృష్ణా రెడ్డి



చదవండి..చదివించండి
నిఖార్సయిన పత్రిక
9618616110
8074124190


## పొమ్మనలేక కాదు...

# పొమ్మనే పొగ



## మంత్రి కోమటిరెడ్డికి రేవంత్ స్కెచ్ నిజమేనా?

## ఫేక్ ప్రచారం చేయిస్తున్నదెవరు?

- నీవు నేర్పిన విద్యే కదా..అంటున్న ప్రతిపక్షం
- కవితను ఆడిస్తున్నది రేవంతేనా?

## రేవంత్‌ది ఏ దారి?





కె.ఆర్ ఉన్నమాట

ఓ శాఖలో ఆ శాఖ మంత్రికి తెలియకుండా నిర్ణయాలు ఎలా జరుగుతాయో రేవంత్‌కే తెలియాలి.ఇలాంటి దారుణమైన పరిస్థితి ఉందంటే అది ముమ్మాటికీ సీఎంగా రేవంత్‌రెడ్డి పూర్తిగా వైఫల్యం చెందినట్లే.

**తెలంగాణలో** రాజకీయాలు అబద్ధపు ప్రచారం పునాదుల మీదనే తమ భవిష్యత్‌ని నిర్మిస్తున్నట్లుగా ఉంది.తమ ప్రత్యర్థి పార్టీలు, నేతలని దెబ్బతీయడానికి ఫేక్ అస్త్రాన్ని ఉపయోగిస్తున్న ప్రమాదకర పోకడ తెలంగాణ రాజకీయాల్లో దర్శనమిస్తోంది.జరగని విషయాన్ని జరిగినట్లుగా ప్రజలందరిని నమ్మించడానికి వివిధ రకాల పద్ధతుల్లో తప్పుడు ప్రచారాలను చేపడుతున్నారు.ఈ తోవలో ఏ రాజకీయపార్టీని కానీ ఏ నేతని కానీ తప్పుపట్టలేం.ఎందుకంటే మెజార్టీ రాజకీయ పార్టీలు,నేతలు తమ స్వంత డప్పు కొట్టుకోవడా నికి అలాగే ప్రత్యర్థుల మీద దుష్ప్రచారం చేపట్టడానికి ఎవరికి వారు సోషల్ మీడియా టీంలతోపాటు మెయిన్ స్ట్రీం మీడియాలను ఏర్పాటు చేసుకుంటున్నారు.

8

# ఆ ఐఏఎస్‌కు క్షమాపణ చెప్పాల్సిందే!

**ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ సంఘాల డిమాండ్**

**ఆ చానల్ కథనాలు పూర్తిగా అవాస్తవం**

**క్షమాపణ చెప్పకపోతే పరువునష్టం దావా**

**మూకుమ్మడిగా హెచ్చరించిన సివిల్ సర్వెంట్లు**

**హైదరాబాద్, జనవరి 10 :** తెలంగాణలోని మహిళా ఐఏఎస్ అధికారులపై అసత్య ప్రచారం చేసిన ఓ టీవీ చానల్‌పై ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారుల సంఘాలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఇటీవల మహిళా ఐఏఎస్ అధికారులపై సదరు చానల్ ప్రసారం చేసిన కథనంపై తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం అధ్యక్షుడు కే రామ కృష్ణా రావు, కార్యదర్శి జయేశ్ రంజన్ శనివారం ప్రకటన విడుదల చేశారు. చానల్ వార్తా కథనంలో మహిళా అధికారుల వ్యక్తిగత జీవితాలను కించ పరిచేలా, గౌరవానికి భంగం కలిగిం చేలా అసత్య ఆరోపణలు చేశారని ఐఏఎస్ అధికారుల సంఘం పేరొన్నది. 'ఫ్యామిలీ డిసంఫర్ట్'లను గుర్తించకుండా వాట్సాప్ చాటింగ్స్, ఫోన్‌కాల్స్ వంటి అంశాలను ప్రస్తావిస్తూ ఎటువంటి ఆధారాలు లేకుండా కథనాలను అల్లడం జర్నలిజం విలువలకే విరుద్ధమని సంఘం నేతలు ధ్వజమెత్తారు.మహిళా అధికారులకు స్వల్ప కాలంలోనే 'కంఫర్ట్ పోస్టింగ్స్' ఇస్తున్నారంటూ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని కొట్టిపారేశారు. ఇది అధికారుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయడమే కాకుండా, పరిపాలనా వ్యవస్థపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని సడలించే కుట్రగా అభివర్ణించారు. ఈ విధమైన రిపోర్టింగ్ మహిళా అధికారుల పట్ల అత్యంత విద్వేషపూరితమైనదని



ఆవేదన వ్యక్తం చేశారు. అసత్య కథనాలను వెనకి తీసుకొని, మహిళా అధికారులకు బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసినందుకు చానల్‌పై సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు సిద్ధమని స్పష్టంచేశారు. నిబద్ధతతో పనిచేసే అధికారుల ప్రతిష్టను దిగజార్చే ఏ ప్రయత్నాన్నైనా అడ్డుకుంటామని ఐఏఎస్ అధికారుల సంఘం ప్రతినిధులు హెచ్చరించారు.

### ఖండించిన ఐపీఎస్‌ల సంఘం

తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘానికి సంఘీభావం తెలుపుతూ ఐపీఎస్ అధికారుల సంఘం శనివారం ప్రకటన విడుదల చేసింది. మహిళా ఐఏఎస్ అధికారుల వ్యక్తిత్వాన్ని హననం చేసేలా కొన్ని మీడియా వేదికలు చేసిన ప్రసారాలను తీవ్రంగా ఖండించింది. మహిళా అధికారులపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ, వారి పోస్టింగులపై తప్పుడు ప్రచారాలు చేయడం కేవలం సంచలనం కోసం చేస్తున్న కుట్రగా అభివర్ణించింది. తప్పుడు వార్తలను వ్యాప్తి చేస్తున్న మీడియా సంస్థలు వెంటనే బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని, ఆ కథనాలను అన్ని సామాజిక మాధ్యమాల నుంచి తొలగించాలని డిమాండ్ చేసింది. లేనిపక్షంలో బాధ్యులపై కఠినమైన సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఐపీఎస్‌ల సంఘం అధ్యక్షుడు, డీజీపీ బీ శివధర్‌రెడ్డి, కార్యదర్శి విక్రమ్‌సింగ్‌మాన్ హెచ్చరించారు.

### విశ్వసనీయతను దెబ్బతీస్తాయి

సదరు చానల్‌లో ప్రసారమైన కథనంలో మహిళా ఐఏఎస్ అధికారులపై చేసిన వ్యా ఖ్యలను ఐఎఫ్ఎస్ అధికారుల సంఘం ఖండించింది. ఆరోపణలు పూర్తిగా అసత్యమైనవి, ఆధారాలులేనివి అని సంఘం అధ్యక్షుడు జీ రామ లింగం, సెక్రటరీ ప్రియాంక వర్గీస్ పేర్కొన్నారు. ఈ తరహా సంచలనాత్మక ప్రసారాలు ప్రజాసంస్థల విశ్వసనీయత ను దెబ్బతీస్తాయని అభిప్రాయపడ్డారు. జర్నలిజం పేరుతో నిర్ధారణలేని ఆరోపణలను వార్తలుగా ప్రసారం చేయడం సరైన పద్ధతి కాదని చెప్పారు. సంబంధిత అధికారులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, వివాదాస్పద కంటెంట్‌ను అన్ని వేదికల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అధికారుల గౌరవాన్ని కాపాడేందుకు కట్టుబడి ఉన్నామని, సహచర అధికారులకు మద్దతు ఉంటుందని చెప్పారు.

# భగీరథ లీకేజీతో రహదారి మూసివేత

**వేములవాడ, జగిత్యాల ట్రాఫిక్ మళ్లింపు**

**వాస్తవం : వేములవాడ**



వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి వద్ద మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ కారణంగా మరమ్మతులు జరుగుతున్నాయి. దీంతో వేములవాడ–జగిత్యాల ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిపివేసి, వాహనాలను చెక్కపల్లి–ఎదురుగట్ల– నూకలమర్రి మార్గం గుండా మళ్లించారు. రాజన్న దర్శనానికి వచ్చే భక్తులు, జగిత్యాల వైపు వెళ్లేవారు నూకలమర్రి రహదారి ఉపయోగించాలని అధికారులు సూచించారు. మరమ్మతులు పూర్తయ్యే వరకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి క్రికెట్ పోటీలు

**టాస్ వేసి క్రీడలను ప్రారంభించిన సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్**

**వాస్తవం : వేములవాడ**



వేములవాడ కోర్టులో విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్‌లకు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం ఆదేశానుసారం సాంస్కృతిక క్రీడల కార్యదర్శి గుజ్జె మనోహర్ నేతృత్వంలో శనివారం క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ క్రికెట్ పోటీలను వేములవాడ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడల్లో కోర్టు సిబ్బంది కోర్టు కానిస్టేబులు ఒక జట్టుగా, న్యాయవాదులు ఒక జట్టుగా ఏర్పడి క్రికెట్ ఆడారు. ఎంతో రసవత్తరంగా సాగిన క్రికెట్ ఆటను సీనియర్ సివిల్ జడ్జి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు వీక్షించారు. క్రీడాకారులకు సీనియర్ సివిల్ జడ్జి టీషర్టులను అందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

# తక్కువ వడ్డీరేట్లకు లోన్స్ అంటూ మోసాలు

**అంతరాష్ట్ర సైబర్ ప్రధాన నిందితుడు అరెస్ట్,రిమాండ్**

**దేశవ్యాప్తంగా 30 ఫిర్యాదులు**

**గతంలో ముగ్గురు నిందితుల రిమాండ్**

**వివరాలు వెల్లడించిన ఏఎస్పీ రుత్విక్ సాయి**

**వాస్తవం :వేములవాడ ఆర్ సి**



బీహార్ రాష్ట్రం, బహదూర్పూర్ గ్రామానికి చెందిన లక్కీ కుమార్ గతంలో హైదరాబాద్‌లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహిస్తూ జీవించగా,వ్యాపారం సరిగా సాగకపోవడంతో బీహార్‌కు తిరిగి వెళ్లాడు.అనంతరం ఆన్‌లైన్ లోన్ల పేరుతో ప్రజలను మోసం చేయాలని పథకం రూపొందించాడు. అందులో భాగంగా నిందితుడు తన సహచరులైన అనిల్ నాయక్, బోడ రజిత భరత్ రాజులతో కలిసి ఫేస్‌బుక్‌లో ఇండియా బుల్ ధనీ ఫైనాన్స్ అనే పేరుతో నకిలీ పేజీని సృష్టించి,తక్కువ వడ్డీ రేట్లతో లోన్లు ఇస్తామని ప్రచారం చేసాడు.ఆ పేజీని సందర్శించిన వారి ఫోన్ నంబర్లను సేకరించి, వారికి ఫోన్ చేసి లోన్ వివరాలు చెబుతూ నమ్మకం కలిగించేవారు. ఈ క్రమంలో బాధితుల నుంచి ఆధార్ కార్డు, పాన్ కార్డు తదితర గుర్తింపు పత్రాలు సేకరించి,లోన్ ప్రాసెసింగ్ ఫీజు, ఇతర ఛార్జీల పేరుతో డబ్బులు వసూలు చేసి, అనంతరం లోన్ మంజూరు చేయకుండా మోసం చేసినట్లు గుర్తించారు. బాధితుల నుంచి వసూలు చేసిన డబ్బులను వివిధ స్కానర్ కోడ్‌లు, మినీ ఏటీఎం కేంద్రాల ద్వారా తీసుకొని నగదుగా మార్చుకునేవారు.అందులో భాగంగా ఫాజుల్ నగర్ గ్రామానికి చెందిన పొగుల మల్లేశం కాల్ చేసి సమాజిక మాధ్యమాల్లో తక్కువ వడ్డీ రేట్లను లోన్లు ఇటున్నట్టు చూసి అట్టి లింక్ ఓపన్ చేయగా నా మొబైల్ ఫోన్ కి కాల్ చేసి మీకు 5 లక్షల లోన్ వస్తుంది అని తెలుపగ అందుకు కాను వాళ్ళు చెప్పిన విధంగా ప్రాసెసింగ్ ఫీజు అని విడతల వారిగా 1,18,400/- పంపడం జరిగింది.అనంతరం కూడా లోన్ కి సంబంధించి ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో మోసపోయిన గ్రహించి జిల్లా సైబర్ క్రైమ్ లో ఫిర్యాదు చేయగా వేములవాడ రూరల్ స్టేషన్ లో కేసు నమోదు చేసి గతంలో లక్కీ కుమార్ కి సహకరించిన ముగ్గురు వ్యక్తులను అనిల్ నాయక్, బోడ రజిత, భరత్ రాజ్ లను అరెస్ట్ చేసి రిమాండ్ చేయడం జరిగిందని, ప్రధాన నిందితుడు లక్కీ కుమార్ ని వేములవాడ రూరల్ సి.ఐ ఆధ్వర్యంలో సైబర్ ఆర్ఎస్ఐ జునైద్, రూరల్ ఎస్.ఐ వెంకట్రాజం కానిస్టేబుల్ కిట్టు, చందులతో టీమ్ ఏర్పాటు చేసి సాంకేతికత ఆధారంగా హర్యానాలో అదుపులోకి తీసుకొని రిమాండ్‌కి తరలించడం జరిగింది. నిందుతునిపై.దేశవ్యాప్తంగా పోర్టల్ నందు 30 ఫిర్యాదుల వరకు ఉన్నవని వేములవాడ ఏఎస్పీ తెలిపారు.ప్రజలు ఆన్‌లైన్ లోన్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, లింక్స్, ఫేస్‌బుక్ పేజీలను నమ్మి వ్యక్తిగత వివరాలు లేదా డబ్బులు పంపవద్దని పోలీసులు హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసాలకు గురైన వారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930ను సంప్రదించాలని సూచించారు.

# ముందస్తు హెచ్చరిక

**మిడ్ మానేర్ గేట్ల ఎత్తివేత**

**వాస్తవం : వేములవాడ ఆర్ సి**

మిడ్ మానేర్ రిజర్వాయర్ ఉన్నతాధికారుల సూచనల మేరకు ప్రాజెక్ట్ రేడియల్ గేట్ల నుండి శనివారం మధ్యాహ్నం 2:00 గంటలకు 250 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో నది పరివాహక ప్రాంతంలోని దిగువ గ్రామాలకు సంబంధించిన పోలీస్, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు , మీడియా వారు వెంటనే స్పందించి గ్రామస్తులను అప్రమత్తం చేయాలని కోరుతున్నారు. నదీ తీరంలో రైతులు ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటార్లను వీలైనంత త్వరగా తొలగించుకోవాలని సూచించారు. నదిలోకి ఎవరూ వెళ్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, తదుపరి అవసరమైన రక్షణ చర్యల కోసం ఈ సమాచారాన్ని జారీ చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# ప్రతీ గ్రామంలో అంగన్వాడీ పాఠశాలల పాత్ర కీలకం

**ముస్త్యాల సర్పంచ్ సుంకరి మహేందర్**



**వాస్తవం : గోదావరిఖని ఆర్సీ**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల అంగన్ వాడీ కేంద్రంలో అంగన్ వాడి స్థాయి పర్యవేక్షణ , సహాయక కమిటీని శనివారం నాడు ఏర్పాటు చేశారు.దీనికి గ్రామ సర్పంచ్ మహేందర్ అధ్యక్షతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో గర్భిణీలు, బాలింతలకు క్రమ పద్ధతి ప్రకారం ప్రతిరోజు వండిన పౌష్టికాహారంను సెంటర్‌కు వచ్చి భోజనం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అక్షరభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,పిల్లల చదువు ముందే అంగన్వాడి నుండి మొదలై పాఠశాల వరకు కొనసాగుతుందని. నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. ప్రతి గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల పాత్ర అత్యంత ముఖ్యమని అన్నారు.అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి చిన్నారికి అందేలా అధికారులు,సిబ్బంది కృషి చేయాలని సూచించారు.దీనిలో భాగంగా అంగన్వాడీ టీచర్లు జీ.సులోచన,నాగమణిలు సర్పంచ్, ఉప సర్పంచ్‌ను వార్డు సభ్యులను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బాసినేని వినోద్, వార్డ్ మెంబర్లు,నీలం శ్రీనివాస్,గోసిక విజయ్, సుందిళ్ల శారద,డేగ సందీప్, గోశిక రాజనర్సు,సుందిల్ల కనకతార, మల్లయ్య,ఆశా వర్కర్ నీల పాల్గొన్నారు.


సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను

విలేకర్లు కావలెను




వివరాలకు..
9618616110
8074124190

వాస్తవం డెయిలీ.ఇన్
డిజిటల్ పత్రిక
ఉన్నది ఉన్నట్లుగా

# ముందస్తు సంక్రాంతి సంబరాలు

**వాస్తవం : రామగిరి**




రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా జరిపించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని,విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో తయారై వచ్చారు.పాఠశాల ఆవరణలో రంగు,రంగుల ముగ్గుల వేశారు.అదే విధంగా సంక్రాంతి పండగ యొక్క విశిష్టతలో భాగంగా భోగి మంటలు వేసి,వాటి చుట్టూ పిల్లలు ఆడి పాడారు.చిన్నారి నర్సరీ పిల్లలకి భోగి పళ్ళ స్నానం చేయించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల మాతృ మూర్తులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా ఇందులో సుమారు వంద మంది పాల్గొన్నారు. ఇందులోని విజేతలకు ప్రథమ బహుమతి 1,116/- రూ.లు,ద్వితీయ బహుమతి 516/-,తృతీయ బహుమతి 316/-లతో పాటు ఐదు కన్సోలేషన్ బహుమతులు 116/- రూ.లు లని ముఖ్య అతిథులగా విచ్చేసిన కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారద - కుమార స్వామిచే బహుమతి ప్రదానం చేశారు.పాఠశాల నుండి జిల్లా స్థాయి అబాకస్ అండ్ వేదిక్ మ్యాథ్స్‌లో రాణించిన మొదటి,రెండవ స్థానం సాధించిన విద్యార్థులను వేదిక పై ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల.శ్రీనివాస్,డైరెక్టర్స్ శ్రీధర్, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి వేడుకలు



**వాస్తవం : కుత్బుల్లాపూర్ టౌన్**

భాగ్యరధి డిగ్రీ కళాశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యార్థుల్లో భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో ఘనంగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థినీల కోసం రంగోలి పోటీలు, మెహందీ పోటీలు నిర్వహించగా, విద్యార్థుల కోసం సంప్రదాయ వస్త్ర ధారణ కార్యక్రమం , కళాశాల టెర్రస్‌పై గాలిపటాల ఎగురవేత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. రంగోలి పోటీల్లో రంగుల సమ్మేళనంతో ఆకట్టుకునే డిజైన్లు రూపొందించగా, మెహందీ పోటీల్లో సృజనాత్మకతను చాటుకున్నారు. సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు భారతీయ సంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించారు. గాలిపటాల ఎగురవేత కార్యక్రమం విద్యార్థుల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ శ్రీ నల్ల జై శంకర్ గౌడ్ , ప్రిన్సిపాల్ శ్రీ నవీన్ రాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

### ఆదర్శ అంగన్వాడి కేంద్రంలో

# ముందస్తు సంక్రాంతి సంబరాలు

**పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్**

**వాస్తవం : అంతర్గాం**



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ముర్మూర్ ఆదర్శ అంగన్వాడి కేంద్రంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఉపాధ్యాయురాలు పెండ్యాల విమల నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్, సర్పంచ్ మగిడి స్వరూప- శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సంక్రాంతి పండగను పిల్లలతో హరిదాసు వేషధారణతో, బడబడ రేణి పళ్ళు పోసి, బొమ్మల కొలువు, భోగిమంటలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో పాల్గొన్న చిన్నారులకు మనాలి ఠాకూర్, గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప- శ్రీనివాస్‌ల చేత బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం అంగన్వాడి ఉపాధ్యాయురాలు పెండ్యాల విమల, ఆయా లక్ష్మీ మక్కాన్సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠాకూర్, గ్రామ సర్పంచి మగ్గిడి స్వరూప- శ్రీనివాస్‌లను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అన్న పూర్ణ, జ్యోతి,పుష్ప, స్రవంతి, శిరీష, కమిటీ సభ్యులు రవళి, మగ్గిడి రమ్య, స్రవంతి, లాస్య, లావణ్య, భాగ్యలక్ష్మ, గర్భిణీలు బాలింతలు, తల్లులు,ప్రీస్కూల్ పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై ప్రజా బాట

**పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్**




**వాస్తవం:రామగిరి**

శనివారం రామగిరి మండలం పన్నూర్ గ్రామంలో క్షేత్ర సాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ పాల్గొన్నారు.గ్రామంలో ఐరన్ కరెంటు పోలు,ఇరిగిన కరెంటు స్తంభాలు,కొత్త కరెంటు పోల్లు,తక్కువ వోల్టేజ్ సమస్యలు,తరచూ జరిగే విద్యుత్ అంతరాయాలపై అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే నమోదు చేసుకొని,త్వరితగతిన సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.గ్రామంలో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడేలా అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.డి.ఇ వెంకటరమణ,ఏ.ఇ మహేందర్ రెడ్డి,ఎస్ ఎల్ ఐ, ఎల్ ఐ,కరెంటు సిబ్బంది వార్డ్ మెంబర్,గ్రామ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.


# ఒక్క క్లిక్ మీ జీవితాన్నే మార్చేస్తుంది

## ఏపీకే ఫైల్స్‌తో జరభద్రం

**వాస్తవం : రాజేంద్రనగర్**




కామన్ మ్యాన్ అయినా మినిస్టర్లు, అధికారులు అయినా ఏమాత్రం ఆదమరిచి స్మార్ట్ ఫోన్లో చేసే ఒక్క క్లిక్ వారి జీవితాలను తలక్రిందులు చేస్తోంది. భద్రంగా దాచుకున్న బ్యాంకులో నగదు, మన వ్యక్తిగత సమాచారం మాయమవడం ఖాయం. సైబర్ మోసాల బారిన పడకుండా ప్రజలు ఎన్ని జాగ్రత్తలు తీసు కున్నా సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పంథాలతో మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడానికి వారి మొబైల్ ఫోన్లను హ్యాక్ చేయడానికి వాట్సాప్‌లో నకిలీ ఏపీకె ఫైల్లను పంపుతున్నారు. ఆర్టీవో, పరివాహన్ శాఖ, ప్రభుత్వ ప్రైవేటు బ్యాంకులు, కస్టమర్ కేర్, ఐటీ, ఎల్ఐసి లోన్లు ఇలా పలు డిపార్ట్మెంట్ల నుండి వచ్చిన అధికారిక నోటీసులుగా నమ్మించి నకిలీ ఏపీకె ఫైళ్లను పంపుతున్నారు. ఏమాత్రం ఆదమరిచి ఆ ఏపీకె ఫైళ్లను ఇన్‌స్టాల్ చేస్తే అంతే సంగతులు. హ్యాకర్లు ఫోన్లను నియంత్రించి వ్యక్తిగత డేటాను దొంగిలించే ప్రమాదం ఉంది. వాట్సాప్‌లో లేదా ఇతర మెసేజింగ్ యాప్‌లలో వచ్చే గుర్తుతెలియని ఏపీకే ఫైల్స్ లింకులను ఎట్టి పరిస్థితులలో క్లిక్ లేదా డౌన్లోడ్ చేయవద్దని పోలీసులు, ఐటీ నిపుణులు సూచిస్తున్నారు. ఎల్లప్పుడూ గూగుల్ ప్లే స్టోర్, ఐఫోన్ అయితే ఆప్ స్టోర్ నుండి మాత్రమే యాప్‌లను ఇన్‌స్టాల్ చేయాలని తెలుపుతున్నారు. ఫైల్స్ పంపిన ఉద్దేశాన్ని, విశ్వసనీయతను ముందుగా నిర్ధారించుకోవాలని ఆన్లైన్ భద్రతా చిట్కాలను పాటించాలని ప్రజలను కోరుతున్నారు.

# కళ్ళకల్ గ్రామంలో మైనంపల్లి హనుమంత్ రావుకి ఘన స్వాగతం

**బంగారమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు**

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి**

**వాస్తవం : మనోహరాబాద్:**



మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంత్ రావు జన్మదిన సందర్భంగా మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామ పరిధిలో శనివారం తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి వేలాదిమంది స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి డోలు వాయిద్యాలు,కళాకారుల నృత్యాలు, బోనాలతో బాణాసంచా కాలుస్తూ మైనంపల్లికి ఘన స్వాగతం పలికారు.క్రేన్ సహాయంతో భారీ గజమాలవేసి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.చిట్కుల మహిపాల్ రెడ్డి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుతో కలిసి వందలాది కారులు, వేలాది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో జనతా హోటల్ నుండి కళ్ళకల్ బంగారమ్మ దేవాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.మైనంపల్లి హనుమంత్ రావు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పేద పండితులు వేణు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగారమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు. అనంతరం మైనంపల్లి ర్యాలీతో శంకరంపేట మండలం తన సొంత ఊరు కొరివిపల్లికి బయలుదేరాడు.ఇది ఇలా ఉండగా మైనంపల్లి రాకతో కళ్ళకల్ జాతీయ రహదారి వద్ద పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి.పోలీసులు రంగంలోకి దిగి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టి వాహనాదారులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు



కావేరి వెంకటరెడ్డి,మండల అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దూరి నాగరాజ్ గౌడ్, ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్,గ్రామ అధ్యక్షులు జొన్నోజి రంగాచారి,స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# సమాజానికి మార్గదర్శకులుగా జర్నలిస్టులు ఉండాలి



**మన తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణలో**

**చర్ల సిఐ ఏ రాజువర్మ**

**చర్ల : వాస్తవం**

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లోని సిఐ కార్యాలయంలో సిఐ రాజు వర్మ ఆధ్వర్యంలో మన తెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ప్రజా సమస్యలను వెలికి తీస్తూ, సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న జర్నలిస్టులు సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలని చర్ల సిఐ ఏ రాజువర్మ సూచించారు.శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో మన తెలంగాణ దినపత్రిక నూతన సంవత్సర (2026) క్యాలెండర్ ను ఎస్సైలు ఆర్ నర్సిరెడ్డి, పి కేశవ్ లతో కలిసి సీఐ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీఐ రాజువర్మ మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజ శ్రేయస్సు కోసం కృషిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారాలలో ప్రభుత్వాలను జవాబుదారీగా చేయడం, అవినీతిని బయట పెట్టడం ద్వారా సమాజానికి మార్గదర్శకులుగా ఉంటారని అన్నారు. ప్రజలకు ముఖ్యమైన వార్తలు సంక్లిష్ట సమస్యలను అర్థమయ్యేలా వివరించి సరైన నిర్ణయాలు తీసుకునేలా సమాచారం అందించడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని అన్నారు. అలాగే ప్రభుత్వ విధానాలను ప్రజలకు చేరవేయడం, ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయడం ద్వారా సమాజంలో జర్నలిస్టులు ప్రత్యేక గుర్తింపు పొందుతారని గుర్తు చేశారు. ప్రభుత్వ పనితీరును పరిశీలిస్తూ, అవినీతి అక్రమాలను బయటపెట్టి అధికారం దుర్వినియోగం కాకుండా కాపాడడంలో జర్నలిస్టులు ఎనలేని కృషి చేస్తారని తెలిపారు. జర్నలిస్టులు కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా బాధ్యతలు నిర్వర్తించడంలో కీలకంగా వ్యవహరించడం జరిగిందని అన్నారు. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన జర్నలిజంలో జర్నలిస్టులుగా బాధ్యతలు చేపట్టిన వ్యక్తులు చక్కటి రచనా నైపుణ్యం కలిగి, పరిశోధన చేయగల సామర్థ్యం, వాస్తవ నిర్ధారణతో సమాజానికి సరైన దిశా నిర్దేశం చేయగల సామర్థ్యం కలిగి ఉండాలని, వీటితో పాటు జర్నలిస్టులు రాసే వార్తలు నిజరూపంలో ఉండాలని, అప్పుడే ప్రజలకు ఉపయోగపడటంతో పాటు ప్రజలు జర్నలిస్టులను గుర్తించడం జరుగుతుందని, తద్వారా సమాజంలో మంచి గౌరవ లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు, చర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, మన తెలంగాణ రిపోర్టర్ తోట మల్ల రమణమూర్తి, సీనియర్ జర్నలిస్టులు ఏదెల్లి గణపతి, మండలోజు వేణు గోపాల చారి, పటాన్ మహబూబ్ ఖాన్, కొంగూరు సత్యనారాయణ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**వాస్తవం : వలిగొండ :**

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలు కావడంతో వారికి ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన చెక్కులు వలిగొండకు చెందిన మోత వెంకటేష్కు 49 వేలు, వెల్వర్తికి చెందిన గంగిరెడ్డుల పంతులుకు 60 వేలు, బొజ్జ దానయ్యకు 40 వేలు, గుండు రవికి 36 వేల రూపాయల చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తి రెడ్డి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంకల కిష్టయ్య, చిలుకూరి సత్తిరెడ్డి, కా సుల వెంకన్న, ఉక్కుర్తి స్వామి, ఎడవెల్లి యాదగిరి, మన్యం మోహన్ రెడ్డి,ఎదురుగట్ల బాలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రినిటి ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి వేడుకలు



**వాస్తవం: పెద్దపల్లి ఆర్ సీ :** పెద్దపల్లి పట్టణంలోని ట్రినిటి ప్రాథమిక పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులందరు సంప్రదాయ వస్త్రధారణలో పాఠశాలకు హాజరు అయ్యారు..హరిదాసులు,గంగిరెద్దుల వారి వేషధారణలో విద్యార్థులు అలరించారు.విద్యార్థులతోపాటు గాలి పటాలు ఎగురవేసే కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ట్రినిటి విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి,ట్రినిటి విద్యాసంస్థల చైర్మన్ ప్రశాంత్ రెడ్డి,అకాడమిక్ డైరెక్టర్ దాసరి మమతా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారులకు భోగి పళ్ళ వేడుకను నిర్వహించారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశిస్తున్నశీదున మకర సంక్రమణశీ,దీనినే మకర సంక్రాంతి పండుగగా జరుపుకుంటాం.అదే విధంగా పంటలు ఇంటికి వచ్చి ప్రతి ఇల్లు ధాన్య లక్ష్మీతో కళకళలాడుతుశీడటం వల్ల పిన్నపెద్దలందరు ఆనందోత్సాహాలతో ఈ పండుగను జరుపుకుంటారని తెలియజేశారు.ఇలాంటి పండుగలు జరుపుకోవడం వలన విద్యార్థులకు సంస్కృతి,సంప్రదాయాల పట్ల అభిరుచి ఏర్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమశీలో ప్రిన్సిపల్,ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.


విలేకర్లు కావలెను

సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణా రెడ్డి సంపాదకత్వం,సారథ్యంలో నీతిని వీడకుండా నిజాన్ని కప్పిపుచ్చకుండా ఉన్నది ఉన్నట్లుగా 5యేండ్లుగా నిరాటంకంగా వెలువడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన నిఖార్సయిన తెలుగు డిజిటల్ దినపత్రిక వాస్తవం మీడియాకు ఖాళీల మేర విలేకర్లు కావలెను




వివరాలకు..
9618616110
8074124190

వాస్తవం డెయిలీ.కామ్
ఉన్నది ఉన్నట్లుగా

# ఉపాధి లేకుండా మోడీ సర్కార్ కుట్ర

**జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి**

**సిపిఐ మాజీ ఎమ్మెల్యే మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**




**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం నేతృత్వంలో పెద్దపల్లి కేంద్రంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్ నుండి ఎర్రజెండాలతో వందలాదిమంది సిపిఐ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం సిరి ఫంక్షన్ హాల్లో సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ మాజీ ఎమ్మెల్యే మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ హాజరై మాట్లాడుతూ "భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపై 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ముగింపు బహిరంగ సభ జనవరి 18న ఖమ్మంలో సభ ఏర్పాటు చేస్తున్నట్లు దానిని జిల్లా లోని పార్టీ ప్రజా సంఘాలు ప్రజలు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. భారతదేశంలో జరిగే అనేక పోరాటాలకు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించిందని నాటి స్వతంత్ర పోరాటం నుండి నేటి వరకు ప్రతి పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర ప్రధానంగా ఉందని వారు అన్నారు కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మూడో సారి గెలిచిన బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని జిరాంజీ అనే పేరుతో చట్టం చేసి గతంలో 90 శాతం నిధులు కేంద్రం ఇచ్చే పరిస్థితి ఉంటే నేడు దాన్ని 60 శాతానికి కుదించి మిగతా 40 శాతం రాష్ట్రమే భరించుకునే విధంగా చట్టాన్ని చేసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం లేకుండా చేయాలనే కుట్రలు పన్నుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ దేశంలో కార్మికుల హక్కులను కాలరాస్తూ 44 చట్టాలు ఉంటే నాలుగు కోట్లుగా విభజించి దుర్మార్గపు పాలన చేస్తున్న మోడీ ప్రభుత్వం జిరాంజీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఆపరేషన్ కగారి పేరిట దుర్మార్గంగా నక్సల్స్ ను ఎన్కౌంటర్ చేస్తూ ఆదివాసీలను సైతం అతి క్రూరంగా చంపుతూ ఫలానా డేట్ వరకు దేశంలో ఒక్క మావోయిస్టు కూడా లేకుండా చేస్తామని అనంతరం అర్బన్ నక్సల్స్ అంతం కూడా చేస్తామని బహిరంగంగా ప్రకటించడం అంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్లు అంటూ దుయ్యబట్టారు. ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం చేస్తూ ఎల్ఐసి లాంటి సంస్థల నిధులను కార్పొరేట్లకు దారతత్వం చేసి దుర్మార్గపు పాలన చేస్తున్నారని విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీకి గత వైభవం తీసుకురావడానికి సిపిఐ శతాబ్ది ఉత్సవాల వేదికగా జిల్లాలో ఘనంగా ఏర్పాటు చేయడంతో పాటు రేపు 18న ఖమ్మంలో జరిగే సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్, గోసిక మోహన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె కనకరాజు, తాళ్లపల్లి మల్లయ్య, కడారి సునీల్, మడ్డి ఎల్లయ్య, మార్కపురి సూర్య, తాళ్లపల్లి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పూసాల రమేష్, బాలసాని లెనిన్, రేణిగుంట్ల ప్రీతం, ఆరేపల్లి మానస్, కల్లేపల్లి నవీన్, కన్నం లక్ష్మనారాయణ, మాటేటి శంకర్, శనిగరపు చంద్రశేఖర్, రాజారత్నం, ఆసాల రమ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చైనా మాంజా వాడినా, అమ్మినా కఠిన చర్యలు

**- పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్**

**- నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు**

**- పిల్లలను చైనా మాంజా వినియోగానికి దూరంగా ఉండేలాగా చూడాలి**

**- చైనా మాంజ అమ్మినట్టయితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి**

**- గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్**





**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి :**

ప్రజల ప్రాణ రక్షణను దృష్టిలో ఉంచుకుని, ప్రమాదాలకు కారణమవుతున్న చైనా మాంజా (నైలాన్ దారాలు) వినియోగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందని గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ తెలియజేశారు. చైనా మాంజా కారణంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, పక్షులు తీవ్రంగా గాయపడటంతో పాటు ప్రాణ నష్టం సంభవించిన సఘటనలు చోటు చేసుకున్నాయని గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో చైనా మాంజా నిల్వలపై దాడులు నిర్వర్తిస్తున్నము అని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి చైనా మాంజాను వాడినా లేదా అమ్మినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి, తమ పిల్లలను చైనా మాంజా వినియోగానికి దూరంగా ఉండేలా ఉంచాలని సూచించారు. నిబంధనలు పాటిస్తూ, చైనా మాంజా వల్ల కలిగే ప్రమాదాల నుండి ప్రాణ భద్రతకు సహకరించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా నిషేధిత చైనా మాంజా వినియోగించినట్లు సమాచారం ఉన్నట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.




## సిపిఐ ఖమ్మం బహిరంగ సభ గోడపత్రిక విడుదల

**మేడిపల్లి : వాస్తవం :**

బోడుప్పల్ సర్కిల్ 11వ డివిజన్ ఇందిరా నగర్ కాలనీలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో జనవరి 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రచ్చ కిషన్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల అఖిల భారత స్థాయి ముగింపు ఉత్సవాలు జనవరి 18న ఖమ్మంలో లక్షలాది మందితో సిపిఐ పార్టీ భారీ బహిరంగ సభకి 45 దేశాల ప్రతినిధులు హాజరవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి జె లక్ష్మ, మండల కౌన్సిల్ సభ్యులు సి. హెచ్ మాధవి, దండు రమేష్, జి నాగరాజు, కె ప్రమీల, కే మహాలక్ష్మీ, బి ఐలయ్య, రామతార, నరసమ్మ, ఎం.డి అన్వర్, ఇస్తారి, పి ఆండాలు, సరిత, భారతి పాల్గొన్నారు.

## మర్రిగడ్డ గ్రామంలో దొంగతనం

**వాస్తవం : చందుర్తి :** చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో దొంగతనం జరిగింది. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన కత్తి వేణు యొక్క తల్లికి ఆరోగ్యం బాగా లేనందున శుక్రవారం మధ్యాహ్నం ఆమె ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఆమె మెడలోని మూడు తులాల బంగారు పుస్తెల తాడు దొంగిలించారని తెలుపగా, సంఘట స్థలాన్ని శనివారం పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకుని క్లూజ్ టీం వివరాలు సేకరించారు.



# సివరేజ్ డైవర్షన్ పనులపై విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు

### కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగంపై తీవ్ర ఆగ్రహం

**వాస్తవం : ఉప్పల్:**

నాచారం డివిజన్ ఎర్ర కుంటలోని పటేల్ కుంట చెరువులోకి మురుగు నీరు చేరకుండా అరికట్టేందుకు కోటి 80 లక్షల రూపాయల వ్యయంతో జిహెచ్ఎంసి ఇరిగేషన్ వారు చేపట్టిన సివరేజ్ డైవర్షన్ పనులు సుమారు మూడు సంవత్సరాల క్రితం ప్రారంభమయ్యాయి. అయితే ప్రజాధనంతో చేపట్టిన ఈ కీలక పనులు సుమారు 80 శాతం మాత్రమే పూర్తిచేసి మధ్యలోనే నిలిపివేయడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఈ అసంపూర్తి పనుల వల్ల చెరువులోకి మురుగునీరు యథావిధిగా చేరుతుండటంతో పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై నాచారం డివిజన్ కార్పొరేటర్ పలుమార్లు ఇరిగేషన్ అధికారులను మిగతా పనులు వెంటనే పూర్తి చేయాలని విన్నవించినప్పటికీ,కాంట్రాక్టర్ రావడం లేదు అంటూ బాధ్యతను తప్పించుకునే ప్రయత్నం చేశారు. తాజాగా వెలుగులోకి వచ్చిన నిజం ఏమిటంటే కోటి 80 లక్షల రూపాయలతో చేపట్టిన డైవర్షన్ పనులు సరైన లెవెల్ లేకుండా,సాంకేతిక లోపాలతో నిర్మించబడిన కారణంగానే కాంట్రాక్టర్ అధికారులు చేసిన పనులకు బిల్లులు చెల్లించారని అనంతరం పనులు మధ్యలోనే వదిలి వెళ్లిపోయాడు. ఇది అధికారుల నిర్లక్ష్యం,కాంట్రాక్టర్ బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా మారింది. ఈ తీవ్రమైన అంశాన్ని జిహెచ్ఎంసి కమిషనర్ విజిలెన్స్ అధికారులకు కార్పొరేటర్ ఫిర్యాదు చేయడంతో శనివారం విజిలెన్స్ సిఐ అమృత్ రెడ్డి, విజిలెన్స్ ఏఈ రోహిత్ రెడ్డి ,ఇరిగేషన్ ఏఈ ఆంజనేయులు, కమురుద్దీన్ వారి సిబ్బంది పటేల్ కుంట చెరువును డైవర్షన్ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం ఈ పనులు పూర్తిగా అధికారుల,కాంట్రాక్టర్ తప్పిదం వల్లే ప్రజలకు ఉపయోగం లేకుండా పోయాయని విజిలెన్స్ అధికారులు నిర్ధారణకు వచ్చారు. ఈ మొత్తం వ్యవహారంపై కమిషనర్ పూర్తి స్థాయి నివేదిక అందజేస్తామని విజిలెన్స్ అధికారులు కార్పొరేటర్‌కు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,మాకు ఎవరి మీద కక్ష గాని కోపం గాని లేదు బాధ్యులకు శిక్ష పడాలననే ఉద్దేశం లేదు. కానీ ప్రజాధనంతో చేపట్టిన ఈ డైవర్షన్ పనులు సరైన డిజైన్, సరైన లెవెల్‌తో తిరిగి నిర్మించి చెరువులోకి వచ్చి చేరుతున్న మురుగు నీరును డైవర్షన్ చేయడంతో చెరువులోకి శుద్ధి చేయబడిన నీళ్లు వస్తే నాచారంలో దోమల సమస్య పూర్తిగా తొలగిపోతుందని కార్పొరేటర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్,విఠల్ యాదవ్,కట్ట బుచ్చన్న గౌడ్,మంగోల్ శివకుమార్,చంద్రశేఖర్,గణేష్,తదితరులు పాల్గొన్నారు.



### ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారు

# అప్రమత్తంగా ఉండాలి

### సీసీటీవీ కెమెరాల పనితీరును తప్పనిసరిగా పరిశీలించాలి

### ప్రజల సహకారంతోనే నేరాల నివారణ

### పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వాస్తవం : గోదావరిఖని ఆర్సీ**



రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లకు చెందిన ప్రజలు పండుగలు, సెలవులు, వివాహాలు తదితర సందర్భాల్లో ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, చోరీలు మరియు ఇతర నేరాలు జరగకుండా స్వీయ రక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో సూచించారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే ముందు తలుపులు,కిటికీలు, గేట్లు సక్రమంగా మూసి ఉన్నాయా లేదా అన్న విషయాన్ని పూర్తిగా పరిశీలించుకోవాలని తెలిపారు. అలాగే ఇళ్లలో లేదా ఇంటి పరిసర ప్రాంతాల్లో అమర్చిన సీసీటీవీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా, రికార్డింగ్ జరుగుతోందా,నైట్ విజన్ సదుపాయం సక్రమంగా ఉందా అనే అంశాలను తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని సూచించారు. సీసీటీవీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తే నేరాలకు పాల్పడే వ్యక్తుల్లో భయాన్ని కలిగించడంతో పాటు, ఏదైనా అనుకోని ఘటన జరిగినా నిందితులను గుర్తించేందుకు ఎంతో ఉపయోగపడుతాయని సీపీ పేర్కొన్నారు. ఇంటర్నెట్ సదుపాయం కలిగిన సీసీటీవీ కెమెరాలైతే మొబైల్ ఫోన్ యాప్ ద్వారా లైవ్ ఫుటేజ్ వీక్షంచే విధంగా ముందుగానే సెటప్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా,ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే విషయాన్ని పొరుగువారికి లేదా నమ్మకమైన వ్యక్తికి ముందుగా తెలియజేయడం, అవసరమైతే సంప్రదింపు ఫోన్ నంబర్ ఇవ్వడం భద్రతకు మరింత దోహదపడుతుందని తెలిపారు. రాత్రి సమయాల్లో ఇంటి వెలుపల లైట్లు వెలిగేలా టైమర్ ఏర్పాటు చేసుకోవడం వల్ల ఇల్లు ఖాళీగా ఉందనే అనుమానం కలగకుండా ఉంటుందని వివరించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా కదలికలు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని,లేదా డయల్ 100 లేదా 112కు ఫోన్ చేయాలని పోలీస్ కమిషనర్ ప్రజలను కోరారు. ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యమవుతుందని, ప్రతి పౌరుడు భద్రత విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

### మెదక్ జిల్లా ఉపసర్పంచుల ఫోరం

## అధ్యక్షుడిగా సింగి రాంరెడ్డి



**వాస్తవం : మనోహరాబాద్:**

తెలంగాణ రాష్ట్రంలో ఉపసర్పంచుల హక్కులను కాపాడేందుకు సంఘం తరపున అహర్నిశలు కృషి చేస్తానని రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు లావుడ్య రాములు నాయక్ అన్నారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ ఉప సర్పంచ్ సింగి రాంరెడ్డిని నియామక పత్రాన్ని ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి ఉపసర్పంచుల పాత్ర కీలకం అని అన్నారు. గ్రామాల అభివృద్దే ఎజెండాగా పాలకవర్గ సభ్యులతో కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉపసర్పంచుల తరపున నిలబడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచుల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు రేణుకుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



### కాసాల- కొత్తపేట (దౌల్తాబాద్ ) రహదారికి

# ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదల తొలగింపు

**సర్పంచ్ కొటముల వెంకటేష్**

**హత్నూర : వాస్తవం**



సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల నుండి కొత్తపేట (దౌల్తాబాద్ )వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదలను శనివారం కాసాల గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో తీసివేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశం ఉప సర్పంచ్ కిష్టయ్య మాట్లాడుతూ కాసాల నుండి కొత్తపేటకు (దౌల్తాబాద్కు) వచ్చే రహదారికి ఇరువైపుల ముళ్ళపొదలు ఉండడంతో వాహనదారులకు ఇబ్బందికరంగా మారి ఈ రహదారిలో వచ్చి పోయేవారికి చాలామందికి ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయారు. అందుకనే కాసాల గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందించి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వెంకటేశం అన్నారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా 100 మీటర్లకు ఒకటి చొప్పున స్ట్రీట్ లైట్లు పెట్టిస్తామని ఆయన అన్నారు. పంచాయతీ పాలకవర్గం సభ్యుల సమన్వయంతో ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### యువత చదువుతోపాటు

# క్రీడల్లో రాణించాలి



**వాస్తవం : దౌల్తాబాద్**

యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్ అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండలం మహమ్మద్ షాపూర్ గ్రామంలో యువతకు క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చెడు అలవాట్లకు, ముఖ్యంగా డ్రగ్స్, బెట్టింగ్, మద్యం, పేకాట వంటి సామాజిక దుష్ప్రవర్తనలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాబుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్, రోడ్డు నిబంధనలను పాటించాలి

**- గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యం. మురళి**

**- డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఆటోలు నడపకూడదు**

**- మద్యం సేవించి ఆటోలు నడపవద్దు**

**- ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దు**

**- మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు**

**వాస్తవం, గజ్వేల్ ఆర్ సి :**



రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా ప్రజ్ఞాపూర్ చౌరస్తాలో ఆటో డ్రైవర్లకు ప్రయాణికులకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యం.మురళి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గజ్వేల్ పట్టణంలో ప్రజ్ఞాపూర్ చౌరస్తాలో ఇష్టం వచ్చినట్లు ఆటోలు పార్కు చేయవద్దని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధిగా యూనిఫామ్ ధరించాలని అన్నారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. డీజే బాక్సులు పెట్టి ప్రయాణికులను ఇబ్బంది పెట్టవద్దని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఆటోలు నడపవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ తప్పకుండా వెంబడి ఉంచుకోవాలని సూచించారు. ఆటోలు పార్కింగ్ ప్రదేశంలో పార్కు చేయాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా పార్కు చేయవద్దని తెలిపారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ ఆటోలు నడపవద్దని అన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ క్రమ శిక్షణతో ఆటోను నడిపి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఆటోలో ఎక్కే మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఆటో డ్రైవర్ క్రమ శిక్షణ మర్యాదతో మాట్లాడి ప్రయాణికుల మన్ననలు పొందాలని తెలిపారు. మద్యం సేవించి ఆటోలు నడపవద్దని తెలిపారు. మద్యం సేవించి ఆటోలు నడిపే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన
వాస్తవం డిజిటల్ పత్రిక
ఆర్ఎన్ఐ అనుమతులున్న
జనోదయ ప్రింట్ పత్రికలకు
రాజకీయ,
ఆర్థిక,సామాజిక,సాహిత్య
వ్యాసాలతోపాటు
ఇతర వార్తల కవరేజీ
సమాచారాన్ని పంపడానికి
ఆహ్వానం
8074124190
9618616110





మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు
Manasani Krishna Reddy

సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5ఏండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను
విలేకర్లు కావలెను



వివరాలకు..
9618616110
8074124190
వాస్తవం డెయిలీ.ఇన్
ఉన్నది ఉన్నట్లుగా
డిజిటల్ పత్రిక

జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190

# పొమ్మనలేక కాదు...

# పొమ్మనే పొగ

## మంత్రి కోమటిరెడ్డికి రేవంత్ స్కెచ్ నిజమేనా?

## ఫేక్ ప్రచారం చేయిస్తున్నదెవరు?

○నీవు నేర్పిన విద్యే కదా..అంటున్న ప్రతిపక్షం

○కవితను ఆడిస్తున్నది రేవంతేనా?

## రేవంత్‌ది ఏ దారి?





కె.ఆర్ ఉన్నమాట

> ఓ శాఖలో ఆ శాఖ మంత్రికి తెలియకుండా నిర్ణయాలు ఎలా జరుగుతాయో రేవంత్‌కే తెలియాలి.ఇలాంటి దారుణమైన పరిస్థితి ఉందంటే అది ముమ్మాటికీ సీఎంగా రేవంత్‌రెడ్డి పూర్తిగా వైఫల్యం చెందినట్లే.

**తెలంగాణలో రాజకీయాలు అబద్ధపు ప్రచారం పునాదుల మీదనే తమ భవిష్యత్‌ని నిర్మిస్తున్నట్లుగా ఉంది.తమ ప్రత్యర్థి పార్టీలు, నేతలని దెబ్బతీయడానికి ఫేక్ అస్త్రాన్ని ఉపయోగిస్తున్న ప్రమాదకర పోకడ తెలంగాణ రాజకీయాల్లో దర్శనమిస్తోంది.జరగని విషయాన్ని జరిగినట్లుగా ప్రజలందరిని నమ్మించడానికి వివిధ రకాల పద్ధతుల్లో తప్పుడు ప్రచారాలను చేపడుతున్నారు.ఈ తోవలో ఏ రాజకీయపార్టీని కానీ ఏ నేతని కానీ తప్పుపట్టలేం.ఎందుకంటే మెజార్టీ రాజకీయ పార్టీలు,నేతలు తమ స్వంత డప్పు కొట్టుకోవడా నికి అలాగే ప్రత్యర్థుల మీద దుష్ప్రచారం చేపట్టడానికి ఎవరికి వారు సోషల్ మీడియా టీంలతోపాటు మెయిన్ స్ట్రీం మీడియాలను ఏర్పాటు చేసుకుంటున్నారు.**

**తెలంగాణలో** రాజకీయాలు అబద్ధపు ప్రచారం పునాదుల మీదనే తమ భవిష్యత్‌ని నిర్మిస్తున్నట్లుగా ఉంది.తమ ప్రత్యర్థి పార్టీలు, నేతలని దెబ్బతీయడానికి ఫేక్ అస్త్రాన్ని ఉపయోగిస్తున్న ప్రమాదకర పోకడ తెలంగాణ రాజకీయాల్లో దర్శనమిస్తోంది.జరగని విషయాన్ని జరిగినట్లుగా ప్రజలందరిని నమ్మించడానికి వివిధరకాల పద్ధతుల్లో తప్పుడు ప్రచారాలను చేపడుతున్నారు.ఈ తోవలో ఏ రాజకీయపార్టీని కానీ ఏ నేతని కానీ తప్పుపట్టలేం. ఎందుకంటే మెజార్టీ రాజకీయ పార్టీలు,నేతలు తమ స్వంత డప్పు కొట్టుకోవడానికి అలాగే ప్రత్యర్థుల మీద దుష్ప్రచారం చేపట్టడానికి ఎవరికి వారు సోషల్ మీడియా టీంలతో పాటు మెయిన్ స్ట్రీం మీడియాలను ఏర్పాటు చేసుకుంటున్నారు.ఇందులో స్వంత డప్పు కొట్టుకుంటే నష్టమేమీ లేదుకావచ్చు..కానీ దుష్ప్రచార ఎత్తుగడ అనేదే ప్రమాదకరం.తమ ప్రత్యర్థులని మానసికంగా వేధించి వారిని ప్రజల్లో పలచన చేయడానికి ఎంతకైనా దిగజారుతూ చిన్న విషయాలని కూడా భూతద్దంలో చూపెడుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి హద్దులు దాటుతున్న వైనాన్ని ఇప్పుడు చూస్తున్నాం. ఇటీవల సామాజిక మాధ్యమాల్లో ఒక డిజిటల్ పత్రిక క్లిప్పింగుల పేరుతో పూర్తిగా అసత్య ప్రచారాన్ని చేపడుతున్నారు.ఉదాహరణకు ఆ నేత ఆ హీరోయిన్‌తో దొరికిండని..ఇది తెల్సి భార్య చెప్పుతో కొట్టిందని..ఈ నేతని స్వంత తమ్ముడే చితకబాదిండని ఇలా రకరకాల ఫేక్ ప్రచారాలను పత్రికల క్లిప్పింగులను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్నారు.చివరికి ఈ విషయాలు పెద్ద పత్రికల క్లిప్పింగుల పేరుతో వస్తే ప్రజలు నమ్ముతారని కొన్ని పెద్దపత్రికల పేరుతో నకిలీ పేపర్ క్లిప్పులను తయారు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్నారు.ఇటీవల జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా అధికార పార్టీ అభ్యర్థి నవీన్ యాద్ మీద స్వయంగా రాష్ట్రమంత్రి స్వంత పత్రిక వెలుగు పత్రిక పేరుతో దుష్ప్రచార పత్రిక క్లిప్పులు సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేయడం చూశాం. అంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఇన్‌చార్జిగా ఉన్న మంత్రి వివేక్ వెంకటస్వామి స్వంత పత్రికలోనే అధికార పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా ప్రచారం జరిగితే నమ్మేవారు కూడా ఉంటారు.అది నకిలీ పత్రిక క్లిప్ అని గుర్తించేవారు తక్కువ.అయితే ఇటీవల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆంధ్రజ్యోతి పత్రికల ఎండీ వేమూరి రాధాకృష్ణను నూతన సంవత్సర సందర్భంగా శుభాకాంక్షలు చెప్పడానికి వెళ్ళిన సందర్భంలో దిగిన ఫొటోని అదే పత్రిక పేరుతో ఫేక్ ప్రచారానికి ఉపయోగించడం గమనార్హం. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆంధ్రజ్యోతి ఏబీఎన్ స్టూడియోకి వందకోట్ల విలువ చేసే 20 ఎకరాల భూమిని ఫ్యూచర్ సిటీలో కేటాయించారని ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో, ఏపీలో చంద్రబాబు నాయుడులు మళ్ళీ గెలుస్తారని చెప్పినట్లుగా అచ్చం ఆంధ్రజ్యోతి పత్రికలో వచ్చినట్లుగా నకిలీ పత్రిక క్లిప్పును తయారు చేసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం చూశాం.మరుసటి రోజు ఆంధ్రజ్యోతి పత్రిక ఈ విషయాన్ని ఖండించాల్సి వచ్చింది.అదేవిధంగా మంత్రి కోమటిరెడ్డి మీద సీఎం రేవంత్ రెడ్డి నిఘా పెట్టారంటూ కథనం దిశ పత్రిక పేరుతో ఓ నకిలీ పేపర్ క్లిప్పుతో ఫేక్ ప్రచారం చేయడం చూశాం.ఇదంతా చూస్తే ఒక అగ్రశ్రేణి మీడియాల పేరిట ఇలాంటి ఫేక్ పత్రిక క్లిప్పులు వస్తే ప్రజలు నిజం అనుకునే అవకాశం ఉంటుంది. ఎందు కంటే ఏది నిజమో? ఏది అబద్ధమో గుర్తించగల తీరిక,అవగాహన అందరికీ ఉండాల్సిన అవసరం ఉండదు.ఈ పరిస్థితుల్లో పెద్ద మీడియాలు కూడా ఇలా తప్పుడు ప్రచారాల బారిన పడక తప్పడం లేదు.పెరిగిన సాంకేతిక టెక్నాలిజీ,ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మూలంగా ఒక అబద్ధాన్ని నిజం అని నమ్మించే అవకాశాలు, ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ఇప్పుడు తెలంగాణ రాజకీయం ఈ తప్పుడు ప్రచార వలలో చిక్కింది.ఎంతటి రాజకీయ నేతైనా ఈ ఫేక్ సుడిగుండంలో చిక్కక తప్పదు. తాజాగా రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి ఈ విషయం మీద తన ఆవేదన వ్యక్తం చేశారు.మహిళా అధికారులపై చెప్పలేని భాషలో కొన్ని ఛానల్స్, సోషల్ మీడియాలో వార్తలు రాయడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. మహిళా అధికారులను బదిలీ చేసే అధికారం సీఎంకే ఉంటుందని.. జిల్లా మంత్రులకు చెప్పి ముఖ్యమంత్రి బదిలీ చేయరని స్పష్టం చేశారు. ఎంతో కష్టపడితే ఐఏఎస్, ఐపీఎస్ అవుతారని.. అలాంటి వారిపై అబండాలు వేయొద్దని హితవుపలికారు. మహిళా అధికారులను మానసికంగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు.రాజకీయాల్లో విమర్శలు, ప్రశంసలు సహజమని.. వాటిని తాము తట్టుకుంటామని.. కానీ ఐఏఎస్ అధికారుల ఫ్యామిలీ ఎలా తట్టుకుంటుందని మంత్రి కోమటి రెడ్డి ప్రశ్నించారు. 'మా మీద వేస్తే మేము, మా కుటుంబసభ్యులు, బంధువులు బాధపడతారు. రాసినవారు మేము చేసినట్లు చూశారా?.. దేవుడు అంటే నాకు నమ్మకం.. నేను తెలిసి ఏ తప్పు చేయను. నా కొడుకు చనిపోయినప్పుడే నేను సగం చనిపోయా. ఇంకా మానసికంగా ఇబ్బంది పెట్టొద్దు. నన్ను అవమానించి ఏం సాధిస్తారు?. నేను తప్పు చేస్తే దేవుడు శిక్షస్తాడు' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యక్తంచేసిన ఆవేదనను అర్థం చేసుకోవాల్సిందే.అయితే ఈ పరిస్థితి తలెత్తడానికి కేవలం ఏ ఒక్కరో కాదు.గత కేసీఆర్ సర్కార్ హయాంలో కూడా ఇరుపక్షాలు అనేక తప్పుడు నకిలీ వార్తలు..నీతిమాలిన బూతుల ప్రయోగం చేసిన విషయం మరువరాదు.నేటి పాలకులు నాటి పాలకుల ప్రభను నేలకు దిగజార్చడానికి అనేక అనైతిక పద్ధతులను అవలంభించిన మాట కాదనలేం.ఇప్పుడు అదేతోవలో నాటి పాలకులు నేడు నడుస్తున్నారు.అయితే ఇప్పుడు ఈ ఫేక్ ప్రచార విష కౌగిలిలో అన్ని రాజకీయపక్షాలు, నేతలు నలిగిపోక తప్పదు.అటు అధికారులుకానీ ఇటు పాలకులు కానీ ఫేక్ ప్రచారాన్ని,బురదజల్లే రాజకీయాలని అరికట్టాలని ఏనాడూ చిత్తశుద్ధితో ప్రయత్నించలేదు. అధికారంలో ఉంటే ఒక మాట..ప్రతిపక్షంలో ఉంటే మరోమాటనే వారు అవలంభిస్తూ వస్తున్నారు.అందుకే ఈ జాడ్యం ముదిరి నేడు మంత్రులు,సీఎంలే కన్నీళ్లు పెట్టుకునే దౌర్భాగ్యస్థితికి చేరింది.ఈ పరిస్థితిపై రాజకీయాలకు అతీతంగా పాలకులు దృష్టిపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఇక ఈ పరిస్థితి ఇలా ఉంటే పెద్ద సినిమాల టికెట్ల రేట్ల పెంపు అనేది చర్చల్లో ఉన్న అంశంగా ఉంది.వాస్తవానికి తెలంగాణలో అసెంబ్లీ సాక్షిగా సీఎం,మంత్రులు సినిమాల టికెట్ల రేట్లను పెంచమని గొప్పగా ప్రకటించిన విషయం తెల్సిందే. అయితే ఆ ప్రకటన వెలువడిన కొద్దిరోజులకే ఓ అగ్ర హీరో సినిమా టికెట్ల రేట్లను పెంచుకునే అవకాశం కల్పించి రేవంత్ సర్కార్ విమర్శలపాలయింది.తాజాగా ప్రభాస్ నటించిన రాజాసాబ్ సినిమా టికెట్ల రేట్ల పెంపు విషయంలో రాష్ట్ర హైకోర్టు రేవంత్ ప్రభుత్వానికి శుక్రవారం మొట్టికాయలు వేసిన సంగతి తెల్సిందే. అసలు తెలంగాణలో సినిమాటోగ్రఫీ మంత్రిత్వ శాఖపై విమర్శలు వస్తూనే ఉన్నాయి.ఈ శాఖకు మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఉన్నారు.అయితే ఆయనకు తెలియకుండా సినిమా టికెట్ ధరలు పెంపుపై ఎవరు సంతకం చేశారనే విషయం కలకలం రేపుతోంది.సినిమా టికెట్ల రేట్ల పెంపుపై మంత్రి కొమటిరెడ్డి స్పందిస్తూ.. సినిమా ఇండస్ట్రీ గురించి పట్టించుకోవడం మానేసినట్లు తెలిపారు. సినిమా టికెట్ల ధరల పెంపుపై తన దగ్గరకు రావొద్దని చెప్పానని.. దీంతో ఎవరూ తనను కలవడానికి రావడం లేదని చెప్పారు. పుష్ప సినిమా సందర్భంగా ఓ మహిళ చనిపోవడం బాధాకరమన్నారు. అప్పటి నుంచే టికెట్ల రేట్ల పెంపు కోసం తన దగ్గరకు రావొద్దని చెప్పానని ఆయన అన్నారు. నిన్నటి సినిమాకు టికెట్ల ధరల పెంపు, రేపటి సినిమాకూ టికెట్ రేట్లు పెంచిన విషయం తనకు తెలీదని చెప్పారు. టికెట్ల రేట్ల పెంపుపై తాను సంతకం చేయలేదని స్పష్టం చేశారు. ఆ విషయంలో ఏం జరుగుతుందో తెలీదని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు.మంత్రి కోమటిరెడ్డి ప్రకటన చూస్తే రేవంత్ సర్కార్ ఏ దిశలో పయనిస్తోందో అర్థం చేసుకోవచ్చు. ఓ శాఖలో ఆ శాఖ మంత్రికి తెలియకుండా నిర్ణయాలు ఎలా జరుగుతాయో రేవంత్‌కే తెలియాలి. ఇలాంటి దారుణమైన పరిస్థితి ఉందంటే అది ముమ్మాటికీ సీఎంగా రేవంత్‌రెడ్డి పూర్తిగా వైఫల్యం చెందినట్లే.ఇంతదారుణంగా అడ్మినిస్ట్రేషన్ ఉంటే ఇక వచ్చే ఎన్నికల్లో మేమే గెలుస్తాం..మళ్ళీ మాదే అధికారం అనడం కేవలం మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించడమే. ఇక మరో అంశం మీద చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.సీఎం రేవంత్ మాట్లాడే మాటల తీరు కాంగ్రెస్ సర్కార్‌ని ప్రజల్లో పూర్తిగా డ్యామేజ్ చేస్తున్నదే.మాజీ సీఎం కేసీఆర్,కేటీఆర్‌లపై రేవంత్ ఉపయోగిస్తున్న పదజాలం పూర్తిగా మటన్ కొట్టు భాషనే.ఇంత దారుణంగా దేశ చరిత్రలో ఏ సీఎం కూడా మాట్లాడి ఉండరు.ఒక సీఎం హోదాలో ఉన్న వ్యక్తి నుంచి ఇలాంటి భాష రావడం పార్టీని, ప్రభుత్వాన్ని జనంలో పూర్తిగా దిగజార్చేదే.అదేవిధంగా కొత్త సంవత్సరం వేళ సీఎం హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి ఆంధ్రజ్యోతి పత్రికాధి పతి వేమూరి రాధాకృష్ణ ఇంటికి పోయి స్వయంగా కొత్త సంవత్సర శుభాకాంక్షలు చెప్పడంపై పలు విమర్శలున్నాయి. ఓ ముఖ్యమంత్రి స్వయంగా ఓ మీడియా అధిపతి దగ్గరికి వెళ్ళి శుభాకాంక్షలు చెప్పడం ఏంటనే ప్రశ్న సర్వత్రా ఉంది.అంటే తనకి అనుకూలంగా సదరు మీడియాలో కథనాలు రాస్తున్నందుకు చూపెట్టుకున్న అభిమానమా? లేక తమ పోటీదారులైన సీనియర్లను డ్యామేజ్ చేయడానికి సదరు మీడియా అధిపతి సహకారాన్ని కోరడమా? అనే సందేహాలున్నాయి.ఎందుకంటే జూబ్లీహిల్స్ ఎన్నికల ముందు ఇదే మీడియాలో రేవంత్‌కి వ్యతిరేకంగా కొందరు సీనియర్లు,మంత్రులు వ్యవహరిస్తున్నారని, రేవంత్ కష్టపడుతుంటే వీరంతా ఆయనకు మోకాలడ్డుతున్నారనే ఓ కథనం ప్రచురించారు. ఈ కథనం రేవంత్ రెడ్డే స్వయంగా సదరు మీడియా అధిపతికి చెప్పి రాయించుకున్నారా?లేక రేవంత్ మీద సానుభూతిని పెంపొందించి రేవంత్‌కు పోటీదారులను తప్పించే ఎత్తుగడా అనే అనుమానాలు కూడా ఉన్నాయి.అయితే సూక్ష్మంగా ఆలోచిస్తే కొందరు మంత్రులు,సీనియర్ నేతలను రేవంత్‌కి పోటీగా లేకుండా చేయాలనే యత్నం జరుగుతుందనే అనుమానాలు ఉన్నాయి.అందులో భాగంగానే కొన్ని మీడియాల్లో కొందరు మంత్రుల మీద తప్పుడు కథనాలు వస్తున్నాయనే గుసగుసలు విన్పిస్తున్నాయి.వాస్తవానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపులో రేవంత్‌దే పూర్తి క్రెడిట్ కాకున్నా ఆ గొప్పదనాన్నంతా తన ఖాతాలో వేసుకున్న రేవంత్ అధిష్టానం వద్ద తెలివిగా తన కుర్చీకి ఎసరు రాకుండా చూసుకోగలిగారు.బీహార్ ఎన్నికల్లో దారుణ ఓటమి చెందిన రాహుల్ నాయకత్వం..జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపొందిన రేవంత్ నాయకత్వం ముందు తలవంచక తప్పలేదు.ఒకప్పుడు అపాయింట్‌మెంట్‌లే కరువయిన వేళ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం రేవంత్‌కి కలిసొచ్చేలా చేసింది.ఈ పరిస్థితుల్లో రేవంత్ తన సర్కార్‌ని సుస్థిరత పర్చుకునే యత్నాలు చేస్తున్నట్లుగా ఉంది.ఇంటా బయట పోటీదారులను ఇరుకునపెట్టే రాజకీయం చేస్తున్నట్లుగా ఉంది. బీఆర్ఎస్‌లో కవిత ఎపిసోడ్ వెనుక రేవంత్ హస్తం ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది.ఈ ప్రచారంలో నిజం అన్నట్లుగా కవిత తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన చాలా రోజుల అనంతరం శాసన మండలిలో బీఆర్ఎస్‌ని విమర్శించడానికి వేదిక చేసుకోవడం అనుమానాలకు తావిస్తోంది.బీఆర్ఎస్‌ని డ్యామేజ్ చేయడానికి కవితను అస్త్రంగా ఉపయోగిస్తున్నట్లుగా ప్రచారం ఉంది.ఏపీలో నాడు వైఎస్ షర్మిలను ఉపయోగించి వైఎస్ జగన్‌ని ఎలా దెబ్బతీశారో ఇప్పుడు తెలంగాణలో కూడా కవితను ప్రయోగిస్తున్నారనే ప్రచారంలో ఎంతో కొంత నిజం లేకపోలేదు. ఇక స్వంత పార్టీలోని తనకు పోటీదారులను,అసమ్మతి మంత్రులను డ్యామేజ్ చేయడంలో కూడా రేవంత్ పాత్ర ఉందనే వారు ఉన్నారు.కొందరు మంత్రులు తనకు తలనొప్పిగా ఉన్నారనే ఉద్దేశ్యంతోపాటు భవిష్యత్‌లో అసమ్మతి రాగం విన్పిస్తూ తన సీఎం కుర్చీకి ఎసరు తెస్తారనే కారణంతో కొందర్ని ఇరుకునపెడితే ఇక వారు సీఎం సీటు అనే ఆలోచనే చేయరనే ఎత్తుగడలో భాగంగానే ఇప్పుడు అధికారులతో మంత్రుల ప్రేమాయణం అంటూ ఫేక్ ప్రచారం చేస్తున్నట్లుగా గుసగుసలు విన్పిస్తున్నాయి. అన్నింటికన్నా ముఖ్యవిషయాన్ని గమనంలోకి తీసుకోవాలి.సీఎం రేవంత్ తనకంటూ ఓ ఎమ్మెల్యేల టీంని తయారు చేసుకుంటున్నట్లుగా ఉంది.కొందరు కొత్తగా గెల్చి అసెంబ్లీలోకి అడుగుపెట్టినవారిని ప్రోత్సహిస్తూ వారితో ఒక వర్గాన్ని తయారు చేసుకుంటున్నారనే ప్రచారం ఉంది. భవిష్యత్‌లో తన సీఎం కుర్చీకి ఎసరు వచ్చే పక్షంలో అధిష్టానాన్ని బెదిరించడానికి తనకంటూ స్వంత వర్గం ఉండాలనే ఆలోచన సీఎం రేవంత్‌లో మొదటి నుంచి ఉందంటారు.అయితే రేవంత్ రెడ్డి సీఎం కుర్చీకి ఇప్పట్లో ఎసరు వచ్చే పరిస్థితి అయితే కన్పించడం లేదు. ఎందుకంటే ఎన్ని విమర్శలు వచ్చినా.. పార్టీకి, ప్రభుత్వానికి ఎంత డ్యామేజీ ఏర్పడినా అధిష్టానాన్ని మెప్పించే వ్యూహాలు, ఎత్తుగడలు రేవంత్ రెడ్డి దగ్గర పుష్కలంగా ఉన్నాయంటారు.అధిష్టానాన్ని ఎలా సంతృప్తిపర్చాలో రేవంత్ రెడ్డికి బాగా తెల్సు అని పార్టీ వర్గాలు అంటుంటాయి.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం తర్వాత సీఎం రేవంత్ హావభావాల్లో భారీ మార్పు కన్పిస్తోందని అంటున్నారు.కాలుమీద కాలువేసుకుని కూర్చునే విధానం నుంచి ప్రతిపక్షాల మీద నోరుపారేసుకునేదాకా ఆయనలో మార్పు కన్పిస్తోందంటారు.ఆ మార్పు పార్టీని మళ్ళీ అధికారంలోకి తీసుకొచ్చే మార్పు అయితే కాదనే వారు స్వంత పార్టీలోనే అనేకం ఉన్నారు.ఇక మరోవైపు రేవంత్ సర్కార్‌పై ప్రతిపక్ష బీఆర్ఎస్ కోట్లాది రూపాయలను ఖర్చుచేస్తూ విష ప్రచార యుద్ధాన్నే చేపడుతోంది.ఏ చిన్న అవకాశం చిక్కినా ప్రభుత్వాన్ని బదనాం చేస్తోంది.గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు రేవంత్ వేసిన దుష్ప్రచార అస్త్రాన్నే ఇప్పుడు కేటీఆర్ తిరిగి రేవంత్‌పై ప్రయోగిస్తుండటం గమనార్హం.ఈ దుష్ప్రచార వ్యూహంలో మంత్రులే కాదు కొందరు ముఖ్య పార్టీనేతలే ఇరుక్కుని విలవిలలాడుతుండటం చూస్తున్నాం. ఇదంతా పొమ్మనలేక పొగపెట్టుడు కాదు పొమ్మనే పొగపెడుతున్నారనే గుసగుసలు విన్పిస్తున్నాయి.తనకు పోటీదారులుగా ఉన్నవారు..తన మాట ఖాతరు చేయని వారిని ఖతం చేయడమనే వ్యూహం ఉందనే ప్రచారం జోరుగా సాగుతోంది. రానున్న రోజుల్లో ఈ విష రాజకీయం ఎక్కడికి పాకుతుందో ఏ పరిణామాలకు దారితీస్తుందో చూడాలి.

.................

**మానసాని కృష్ణారెడ్డి**
**8074124190**


# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం

**గ్రామాల్లో పట్టణాల్లో అనుమానితుల కదలికలపై సమాచారం అందించాలి**

**కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో స్వీయారక్షణార్థం సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలి**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

సంక్రాంతి పండుగ సందర్భంగా చాలా మంది స్వంత ప్రాంతాలకు,బంధువుల ఇండ్లకి,విహార యాత్రలకు ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని,ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే తెలిపారు.సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు.దీనికి అనుగుణంగా జిల్లా ప్రజలు సైతం పోలీస్ వారి సలహాలు, సూచనలు పాటిస్తూ సహకరించాలని కోరారు. సూచనలు ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు,వెండి,ఆభరణాలు,డబ్బులు,బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు తమతో పాటే తీసుకెళ్లాలి.సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం,సెక్యూరిటీ అలారం,మోషన్ సెన్సర్లు ఏర్పాటు చేసుకోండం మంచిది.తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్‌లో లేదా మీ గ్రామ పోలీస్ అధికారికిసమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం.మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిదినమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్, సెక్యూరిటీ గార్డ్స్,సర్వెంట్‌గా నియమించుకోవాలి.సోషల్ మీడియాలో మీ లొకేషన్,ట్రావెల్స్ ప్లాన్స్,ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండిమీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి.ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్, ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు.సెక్యూరిటీ సర్వేలైన్స్‌కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టిన వేయాలి.ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి.ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది.మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి.ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుందని ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు.






## సంక్రాంతి ముగ్గుల పోటీల మహోత్సవం



**వాస్తవం: రాజేంద్రనగర్**

ఈ నెల 11 ఆదివారం రోజున జరిగే సంక్రాంతి ముగ్గుల పోటీల మహోత్సవానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హాజరు కానున్నారు.ఈ మేరకు శనివారం జాగృతి కార్యాలయంలో కల్వకుంట్ల కవిత, తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.రూప్ సింగ్,రాష్ట్ర యువజన అధ్యక్షుడు కంచర్ల శివారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు బండారి లావణ్య, గీతా గౌడ్, వెంకటేష్, శ్రీ శ్రీ సూర్య భగవాన్ దేవాలయ చైర్మన్ పాశం మధుసూదన్ రెడ్డి, దేవాలయ అధ్యక్షుడు పాశం నరేందర్ రెడ్డి తదితరులకు సంక్రాంతి ముగ్గుల పోటీల మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశామని అత్తాపూర్ డివిజన్ జాగృతి నాయకుడు,పోటీల ఆర్గనైజర్ బోయ రమేష్ తెలిపారు.సంస్కృతి,సంప్రదాయాలకు అద్దం పట్టే సంక్రాంతి పండుగలో భాగంగా నిర్వహించే ముగ్గుల పోటీలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని రమేష్ కోరారు. ముగ్గుల పోటీలలో ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు ఉంటాయని సూచించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోటీల నిర్వహణ జరగనుందని ఆయన తెలిపారు.



## ఉజ్వల హై స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**వాస్తవం : వేములవాడ**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని ఉజ్వల హై స్కూల్‌లో శనివారం ముందస్తు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.తెలుగు సంస్కృతికి,సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వి అరుణాద్రి మాట్లాడుతూ. సంక్రాంతి అంటే కేవలం పండుగ మాత్రమే కాదని, అది మన రైతాంగ సంస్కృతికి, నిదర్శనమని పేర్కొన్నారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే మకర సంక్రాంతి కాలం ప్రకృతిలో గొప్ప మార్పును తెస్తుందని,ఇది రైతుల ఇళ్లలోకి కొత్త పంటలు వచ్చే శుభ సమయమని విద్యార్థులకు వివరించారు.భోగి, సంక్రాంతి,కనుమ పండుగలు మన జీవన విధానంలో భాగమని,విద్యార్థులు భోగభాగ్యాలతో,సుఖసంతోషాలతో విధిగా ఎదగాలని ఆకాంక్షించారు.వేడుకల్లో భాగంగా పాఠశాల ప్రాంగణం పల్లెటూరిని తలపించింది. చిన్నారులు హరిదాసు కీర్తనలు,గంగిరెద్దుల విన్యాసాలు,గొబ్బెమ్మలతో సంక్రాంతి పండుగ విశిష్టతను కళ్లకు కట్టినట్టుగా ప్రదర్శించారు.సాంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోతున్న విద్యార్థులు తెలుగుదనాన్ని చాటిచెప్పారు.పెద్ద తరగతి విద్యార్థినిలు రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో రంగోలీ పోటీల్లో పాల్గొని తమ సృజనాత్మకతను చాటగా, బాలురు రంగురంగుల పతంగులను ఎగురవేస్తూ కైట్ ఫెస్ట్ లో సందడి చేశారు.మన పూర్వీకులు అందించిన పండుగ సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పంజాల వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయునిఉపాధ్యాయులు రజియా సుల్తానా, ఆట్లెపల్లి సంధ్య,మౌలిక,రమ్య,సారిక,మమత,లావణ్య,శ్రావణి,జయంతి,మాధవి,అలేఖ్య,స్వాతి,శ్రీధర్,చంద్ర, విద్యార్థిని తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## ఓసి సింహ గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**వాస్తవం : దౌల్తాబాద్**

వరంగల్ లోని ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో ఈనెల 11న నిర్వహించే ఓసి సింహ గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ భాస్కర్ రెడ్డి అన్నారు.దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓసీల సమస్యలనుకేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు. ఓసి లో 90 శాతం ఉన్న అగ్రవర్ణకుల పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వర్తింపజే యాలని,ఆర్థికంగా వెనుకబడి ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ గల ప్రతి విద్యార్థికి విద్య, పోటీ పరీక్షల్లో వయోపరిమి తిని బీసీలతో సమానంగా పెంచాలన్నారుఓసి ఈడబ్ల్యూఎస్ ద్వారా పొందే 10% ఉద్యోగాల్లో బ్యాక్లాగ్ పోస్టుల ను ఆర్థికంగా వెనుకబడిన ఓసీ లతో మాత్రమే భర్తీ చేయాలని అన్నారు.ఈడబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్ జారీకి ఆదాయ పరిమితి 10 లక్షలకు పెంచాలని, టెట్ ఎంట్రన్స్ లో అర్హత మార్కులకు 90 నుండి 70 కి తగ్గించాలని డిమాండ్ చేశారు.



## పెద్దపల్లి జిల్లా బీసీ జెఏసి ఆధ్వర్యంలో
# సంక్రాంతి ముగ్గుల పోటీ సంబరాలు

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

పెద్దపల్లి పట్టణంలోని శాంతినగర్ లో గల గీతాంజలి (వికాస్ ) హైస్కూల్లో సంక్రాంతి పర్వదినం సందర్భంగా రేపు 11- 01- 2026 ఆదివారం రోజున జరగబోయే ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ రేపు ఉదయం 10 గంటల సమయంలో గీతాంజలి హై స్కూల్ లో జేఏసీ చైర్మన్ దాసరి ఉష ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించడం జరుగుతుందని, కావున పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి పట్టణంలోని మహిళలందరూ కూడా పాల్గొనవలసిందిగా తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా పోలీస్ స్టేషన్ ఇన్చార్జ్ ఎస్ఐ రవళి,మహిళా ఎస్సై రాజమణి, పాల్గొనడంజరుగుతుందనిబిఅన్నరు.



ఈ సమావేశంలో జిల్లా బిసి జేఏసీ వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్,జిల్లా బీసీ జేఏసీ మహిళా కన్వీనర్ సిరవేణి స్వప్న,బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్లు సలేంద్ర కొమరన్న,కన్న రమేష్,బొల్లం భూమేష్,నార్ల అంజయ్య,ఆసరి రాజయ్య,గంధం శేఖర్ సాగంటి కొండయ్య,సాగంటి లక్ష్మణ్, కోమల్ల ఓదేలుఆవుల లక్ష్మయ్య, ఆముదాల అరుణ,అబ్దుల్ మాలిక్ పాల్గొన్నారు.

## బావుసాయిపేటలో అంబరాన్నంటిన
# సంక్రాంతి సంబరాలు





వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామ సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫెరోజ్ పాషా,ఉప సర్పంచ్ తిక్కల నవీన్,వార్డు సభ్యుల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శనివారం బావుసాయిపేట గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామస్తులందరు కలిసి సంక్రాంతి సంబరాలను ఎంతో వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా గ్రామంలోని మహిళలందరికి ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు వాడవాడలా మహిళలు పోటీపడి రంగురంగుల ముగ్గులు వేసి,గొబ్బెమ్మలతో అలంకరించి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పల్లెటూరి సంప్రదాయంఉట్టిపడేలా సాగిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. విజేతలకు బహుమతులు ప్రధానం చేయడంతో గ్రామంలో కోలాహలం నెలకొంది. మొదటి విజేతగా పుల్లూరి మమత,రెండవ విజేతగా కరిమాంచలం హర్షని,మూడవ విజేత దర్ర జామునలు గెలుపొందగా బావుసాయిపేట పాలక వర్గం చేతుల మీదుగా అందించారు.

## జైపూర్ పోలీస్ వారి ఆధ్వర్యంలో
# రోడ్ భద్రతా నియమాలపై అవగాహన



జైపూర్ : వాస్తవం

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని జైపూర్ పోలీసులు పేర్కొన్నారు. శనివారం స్థానిక పిఎస్ పరిధిలో వాహనదారులకు అవగాహన కల్పిస్తూ రోడ్డు భద్రతా నియమాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ హబీబ్ మాట్లాడుతూ ఈ నెల 01 వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన భద్రతా నియమాలను వివిధ పద్ధతుల్లో రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేపట్టినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని,కార్ల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని, పిల్లలకు వాహనాలు నడిపేందుకు ఇవ్వకూడద ని,వాహనాలకు సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని, పరిమితికి మించిన వేగంతో వెళ్లకూడదని,శబ్ద కాలుష్యానికి కారణం కాకూడదని వాహనదారులకు సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టం ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు.









# పేరుకే మున్సిపాలిటీ..బస్టాండ్ ఎక్కడ?

### బస్ షెల్టర్‌లో మున్సిపల్ వాహనాల పార్కింగ్
### అభివృద్ధికి నోచుకోని తిరుమలగిరి పాత గ్రామం

వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ ప్రజలకు కనీస మౌలిక వసతి అయిన బస్టాండ్‌ను వాడుకలో తీసుకురాకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా చెప్పవచ్చును. తిరుమలగిరి మున్సిపాలిటీగా మారి సుమారు ఆరు సంవత్సరాలు కావస్తున్నా బస్టాండును అభివృద్ధిలోకి తీసుకురాకపోవడం పాలకుల అసమర్థతగా, పాలకులు ప్రజల శ్రేయస్సు కొరకు ఆలోచించే వాళ్ళైతే కనీస మౌలిక వసతి అయిన బస్టాండును ఎప్పుడో అభివృద్ధి చేసేవారని ప్రజలు ఆరోపిస్తున్నారు. బస్టాండు లేక ప్రజలు నాలుగు రోడ్ల చౌరస్తాలో ఎండా, వాన, కాలుష్యానికి గురవుతూ ఇబ్బందులు పడుతున్నది వాస్తవం. చౌరస్తాలో త్వరలో పూర్తిస్థాయి ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలైతే కనీసం ప్రయాణికులకు నిలబడటానికి స్థలం ఉండదు. తిరుమలగిరికి బస్సు డిపో మాట పక్కనపెడితే, డిపో నిర్మాణం కోసం కొంతమంది దాతలు భూమిని ఇస్తే గత బి ఆర్ ఎస్ హయాంలో అట్టి భూమిని మున్సిపల్ భవనం నిర్మాణానికి కేటాయించిది. అదీగాక.! పాత గ్రామంలో సుమారు మూడెకరాల్లో ఉన్న బస్టాండు ఆవరణలో మున్సిపాలిటీ వాహనములు నిలుపుటకు వినియోగిస్తున్నారు. చౌరస్తాలో ఫ్లైఓవర్ నిర్మాణం కారణంగా వ్యాపారాలు కోల్పోతున్న వీధి వ్యాపారులకు ఈ బస్టాండ్ అభివృద్ధి ద్వారా కొంత ఉపాధి కలుగుతుందనేది వాస్తవం. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి నిధులు కేటాయించి బస్టాండ్ ను వాడుకలోకి తీసుకు వస్తే ప్రయాణికులకు ఉపయోగపడుతుందని స్థల దాతలు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా.! తుంగతుర్తి నియోజకవర్గానికి ఎమ్మెల్యే అయ్యే ప్రతి నాయకుడు తిరుమలగిరి పాత గ్రామ అభివృద్ధిని విస్మరించటం పరిపాటిగా మారిందని స్థానికులు చెబుతున్నారు. మున్సిపాలిటీలో నాలుగు వార్డులు ఈ ప్రాంతంలోనే ఉన్నాయి. ఇప్పటికైనా ఉద్యమ నాయకుడు ఎమ్మెల్యే మందుల సామేల్ స్పందించి బస్టాండ్ పునరుద్ధరణకు నిధులు కేటాయించే విషయంలో సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి సుమారు రెండు కోట్ల నిధులను కేటాయించి అభివృద్ధి పనులు చేయాలని, తిరుమలగిరి పాత గ్రామ అభివృద్ధి, రవాణా వసతులపై దృష్టి పెట్టాలని ప్రజలు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.



# రామకృష్ణాపూర్ టౌన్‌లో వీధి కుక్కలు,కోతుల స్వయం విహారం

**భయభ్రాంతులకు గురవుతున్న స్కూల్ పిల్లలు,ప్రజలు, ప్రయాణికులు,చిరు వ్యాపారస్తులు**

**వాస్తవం : రామకృష్ణాపూర్ టౌన్**

గత కమిషనర్ చేసిన ప్రాజెక్ట్ సక్సెస్ ఆ,ఫెయిల్ ఆ తెలియకుండా పోయింది.ప్రతి వార్డులో వీధి కుక్కలకి మున్సిపాలిటీ పన్ను నుంచి గర్భ నియంత్రణ ఆపరేషన్లకు కేటాయించిన బడ్జెట్ వృధా అయింది,అని భావించుచు నిర్ధారణ చేసుకొని ప్రస్తుతం ఉన్న కమిషనర్‌కి తెలియజేయడం జరిగింది.కోతులు స్వయం విహారం శారీరక దాడులు జరుపుతున్నాయి.దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా రామకృష్ణాపూర్ మున్సిపల్ కమిషనర్ ని,ఎమ్మార్వో ని ప్రజలు, స్కూల్ పిల్లలు, ప్రయాణికులు, చిరు వ్యాపారస్తులు డిమాండ్ చేస్తున్నారు.



# మంథని గోపా గౌడ సేవా సంస్థ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**వాస్తవం : మంథని**

మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోత్కూరు శ్రీనివాస్ సహకారంతో విజేతలకు బహుమతులు అందజేత. మంథని పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందస్తు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో మొదటి బహుమతి విజేత మెలుగూరి కోమల,రెండవ బహుమతి విజేత మాచిడి మంజుల,మూడో బహుమతి విజేత పూదరి స్వాతిలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి,(విజయ క్రాంతి)దినపత్రిక డ్రిస్టిక్ స్టాఫర్ కొడారీ మల్లేష్ యాదవ్, మొదటి విజేతకు బహుమతి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెస్ క్లబ్ పాత్రికేయులు వేగోలపు సంతోష్ గౌడ్,(సూర్య దిశ)దినపత్రిక పాత్రికేయులు మంథని లక్ష్మణ్,(ప్రత్యక్ష సాక్షి) దినపత్రిక పాత్రికేయులు పాల్గొని ద్వితీయ తృతీయ బహుమతులు విజేతలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంథని గౌడ సంఘం పెద్దలు పాల్గొని మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొడాలి మల్లేష్ యాదవ్ ను శాలువాతో సన్మానించి అనంతరం మంథని గౌడ సంఘం అందరికీ స్వీట్స్ పంపిణీ చేసి విజేతలకు శుభ అభినందనలు తెలియజేసారు.గోప గౌడ సేవా సంస్థ డివిజన్ కమిటీ మంథని వారు విజేతలకు ప్రశంస పురస్కార పత్రాలు అందజేసారు.మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ వారికి విజేతలు మంథని గౌడ సంఘం వారు కృతజ్ఞతలు తెలియజేసారు.




## శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన

# జూబ్లీహిల్స్ బిజెపి పార్టీ నాయకులు

**వాస్తవం : జూబ్లీహిల్స్**

మహాశివుడి 12 జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మొట్టమొదటిదైన సోమనాథ్ ఆలయం పై దాడి జరిగి ఈ ఏడాదికి(2026) సుమారు 7,000 సంవత్సరాలు అవుతున్నాయి. వెయ్యేళ్లుగా అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్నప్పటికీ, ఈ మహిమాన్విత క్షేత్రం భారత ఆధ్యాత్మికత, నాగరికత, వారసత్వ వైభవోపేతానికి సజీవ సాక్షిగా నిలిచింది.సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణానికి ఈ ఏడాది 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ సంవత్సరాన్ని సోమనాథ్ స్వాభిమాన పర్వం గా ప్రకటించారు.ఈ పుణ్య సందర్భాన్ని పురస్కరించుకొని,హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడా డివిజన్ శ్రీకృష్ణ నగర్‌లో కొలువైన పరమశివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిజెపి పార్టీ నాయకులు. ఈ పూజా కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రెటరీ డి ప్రేమ్ కుమార్, జిల్లా జనరల్ సెక్రెటరీ గంగరాజు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ జ్ఞానేశ్వర్, తో పాటు పవన్ చంద్రశేఖర్, సుధాకర్, సూర్య కుమారి దేవి శ్రీ, పాల్గొన్నారు.






## గురుకుల ఉపాధ్యాయుడు పున్నం కుటుంబానికి టిజిపిఏ రాష్ట్ర నాయకులుపరామర్శ



**వాస్తవం : మంథని**

మంథని పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల బాలురులో పార్ట్‌టైం ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న పున్నం తండ్రి ఇటీవల జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చింతకాని గ్రామంలో గుండెపోటుతో ఈ నెల 5 న స్వర్గస్తులయ్యారు.ఇట్టి విషయం తెలుసుకున్నటిజిపిఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు,మంథని గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ దార మధు శనివారం రోజున వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మృతుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.అలాగే ఈ దుఃఖ సమయంలో పున్నం కుటుంబానికి భగవంతుడు ధైర్యం,మనోబలం ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాటారం ఆదర్శ హై స్కూల్ పి ఇ టి కార్తీక్,పేరెంట్ శంకర్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శరణు ఘోషతో శబరికి



**వాస్తవం : రాజేంద్రనగర్**

మండల దీక్షను పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు ఇరుముడులు కట్టుకొని శరణు ఘోషతో శబరికి బయలుదేరారు.శనివారం అత్తాపూర్ ఎర్రబోడ సప్తగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నాయిని వెంకటేష్ గురు స్వామి ఆధ్వర్యంలో ఇరుముడుల ధారణ జరిగింది. మండల దీక్షను పూర్తి చేసుకున్న రవి చారి, కిరణ్ చారి, గణేష్, నవీన్, విజయ్, భరత్, శివ, మోహన్, సురేష్ స్వాములు ఉప్పరపల్లి అయ్యప్ప స్వామి దేవాలయ అర్చకులు తీర్థం పంతులు చేత ఇరుముడులు కట్టుకొని శబరి కి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు హాజరై తీర్థ,ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో బొక్క అనంతరెడ్డి,సాయి యాదవ్,అయ్యప్ప భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక దారుఢ్యం

**వాస్తవం : దౌల్తాబాద్**



క్రీడలు స్నేహభావంతో శారీరక దారుణ్యానికి దోహదపడతాయని ఉపసర్పంచ్ గొల్లపల్లి ప్రేమ్ కుమార్ అన్నారు.శనివారం దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామంలో గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంటును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని,యువత సన్మార్గంలో నడవడానికి తోడ్పడతాయని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువుతో పాటు క్రీడల్లో రాణించినప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రక్షణకు

# గ్రామాల్లో పర్యటనకు పిలుపు

**రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్**



వాస్తవం: సిరిసిల్ల

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రక్షణకు గ్రామ గ్రామాన పర్యటన నిర్వహించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యాలయంలో శనివారం అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ. 2005 సంవత్సరంలో అప్పటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపూర్ జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా గ్రామస్తుల ఇండ్లకు తాళాలు వేసి ఉండడాన్ని గమనించి ప్రభుత్వం తరపున బడుగు, బలహీన వర్గాలకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరుతో మెదక్ జిల్లాలో అంకురార్పణ చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 5 నుంచి 6 కోట్ల మంది బడుగు, బలహీన వర్గాల ప్రజలకు పనికి తగిన వేతనం కల్పించేలా ఉపాధి హామీ చట్టాన్ని అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రభుత్వం రూపొందించింది. రోజులో రెండు నుంచి మూడు గంటలు పని కల్పించే వందరోజుల ఉపాధి హామీ గ్యారంటీ పథకాన్ని అమలు చేశారు. 12 సంవత్సరాల క్రితం కేంద్రంలో ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన బిజెపి ప్రభుత్వం పేదలకు ఉపాధినిచ్చే పథకంతో పాటు పేదలకు ఆర్థిక భారాన్ని తగ్గించే పథకాలు అన్నింటికీ తూట్లు పొడిచే విధంగా పథకాలకు మార్పులు,చేర్పులు చేస్తూ వస్తున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును విబి జిరాంజీ అనే పేరుగా మార్చడంతోపాటు, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి ఇచ్చే నిధుల శాతాన్ని తగ్గించే విధంగా పథకంలో మార్పులు చేశారు. 100 శాతం కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలవుతున్న ఈ పథకం పేరు మార్చడమే కాకుండా 60 శాతం మాత్రమే కేంద్రం భరించేలా మిగతా 40 శాతం రాష్ట్రాలు భరించేలా పథకాన్ని రూపొందించారు. ఇలా పేదలకు ఉపాధినిచ్చే పథకాలలో మార్పులు చేస్తూ కార్పొరేట్లకు సహకరించే విధంగా వ్యవహరిస్తున్నారు. కార్పొరేట్ కంపెనీలకు కార్మికులు దొరికే పరిస్థితి లేనందున ఉపాధి హామీ పథకాన్ని కాంట్రాక్టర్లకు అనుకూలంగా మార్చి కార్పొరేట్లకు దాసోహం చేసే ప్రయత్నం జరుగుతుంది. గతంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ రైతులకు నష్టం చేసే మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చింది. దేశంలోని రైతులు తీవ్రంగా నష్టపోయే ఈ చట్టాలు రద్దు చేయాలంటూ కాంగ్రెస్ పార్టీతో పాటు దేశంలోని అఖిలపక్షంతో కలిసి రైతులతో ఉద్యమించడంతో మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకుంది. విబిజి రాంజీ అనే పేరుతో సవరణ చేసిన చట్టాన్ని తిరిగి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా మార్చి,చేసిన సవరణలను ఉపసంహరించుకునే వరకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుంది. దేశవ్యాప్తంగా ఈనెల 8 నుంచి నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో తెలంగాణలో ఈనెల 20 నుంచి 30 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో అందరికీ తెలిసే విధంగా బిజెపి ప్రభుత్వం పేద ప్రజలకు చేస్తున్న నష్టాలను వివరించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి తెలిసే విధంగా ఉపాధి హామీ కూలీలతో పాటు గ్రామస్తులు, ఫీల్డ్ అసిస్టెంట్ల మద్దతు కూడగట్టుకుని దేశవ్యాప్త ఆందోళనలకు శ్రీకారం చుడుతున్నాం. ఆ తదుపరి ఢిల్లీలో భారీ స్థాయిలో నిరసన కార్యక్రమాలు కూడా ఉండదున్నాయి. వి బి జి రాంజీ పేరును ఉపసంహరించుకుని, చట్టాన్ని ఇంతకుముందు ఉన్నట్టు యధావిధిగా కొనసాగించే వరకు ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తాం. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రూపొందించినప్పుడు 226 రకాల పనులను ఆయా గ్రామాల్లో అవసరం మేరకు చేయించేలా వెసులుబాటు కల్పించారు. కానీ ప్రస్తుతం ఉన్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా నాలుగు రకాల పనులకే అవకాశం కల్పించింది. ఈ సమావేశంలో గ్రంథలయ సంస్థ జిల్లా చైర్మన్ నాగుల సత్యనారాయణ, ఆర్ టిఎ మెంబర్ సంగీతం శ్రీనాథ్, బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్, బ్లాక్ అధ్యక్షులు సూర దేవరాజు, మైనార్టీ నాయకులు సాహెబ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు మడుపు శ్రీదేవి, ఎస్సీ సెల్ నాయకులు ఆకునూరి బాలరాజు,పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ టోనీ, మాజీ కౌన్సిలర్ రాగుల జగన్,పూర్మాని లింగారెడ్డి, బొప్ప దేవయ్య, కత్తెర దేవదాస్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి నుంచి సౌత్ ఇండియా స్థాయికి ప్రభుత్వ ఉపాధ్యాయులు

వాస్తవం : చందుర్తి





చందుర్తి మండల కేంద్రంలోని పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాలలో ఎస్ జి టి ఉపాధ్యాయులుగా పని చేస్తున్న కాపిల్ల నరేష్ ప్రాథమిక స్థాయిలో పిల్లలకు బోధించేందుకు తయారుచేసిన బోధన అభ్యసన సామాగ్రి రాష్ట్రస్థాయి నుండి సౌత్ ఇండియా స్థాయికి ఎంపికైంది. రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి ఎంపికైన ఏకైక ఉపాధ్యాయుల నరేష్ ఈనెల 7,8,9 తేదీలలో రాష్ట్రస్థాయిలో కామారెడ్డిలో జరిగిన రాజ్యస్థరీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025-26 లో భాగంగా టీచర్ ఎగ్జిబిట్ విభాగంలో తను తయారుచేసిన బోధనాభ్యాసన సామాగ్రిని ప్రదర్శనలో ఉంచారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి వచ్చిన ప్రదర్శనల అన్నిటి నుండి టాప్ లో నిలిచి ఈనెల 19 నుండి 23 వరకు సౌత్ రాష్ట్రాలు పాల్గొనే సౌత్ ఇండియా స్థాయికి తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కాపిల్ల నరేష్ మాట్లాడుతూ ...నేను పిల్లలకు బోధించే సమయంలో ఉపయోగించే సామాగ్రిని ప్లాస్టిక్ వినియోగం లేకుండా కేవలం అటముక్కలు, పేపర్ లాంటి వాటితో ఎలాంటి ఖర్చు లేకుండా, తక్కువ ఖర్చుతో అతి తక్కువ సమయంలో పిల్లలు స్వయంగా ఉపయోగించుకుంటూ గణితం, తెలుగు, ఇంగ్లీష్ నేర్చుకునే విధంగా తయారు చేయడం వల్ల ఇది చాలామందికి పయోగపడుతుందనే ఉద్దేశంతో రాష్ట్రస్థాయి న్యాయ నిర్నేతలు నా బోధన అభ్యసన సామాగ్రిని సౌత్ ఇండియా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సౌత్ ఇండియా స్థాయికి ఎంపికైన కాపిల నరేష్ ను మండల విద్యాధికారి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అభినందించారు.

## నిరుపేద కుటుంబానికి
## 5000 రూపాయలు ఆర్థిక సహాయం



హత్నూర : వాస్తవం

హత్నూర మండలం రెడ్డి ఖానాపూర్ గ్రామానికి చెందిన సాలె బందప్ప దురదృష్టశాత్తు ఆక్సిడెంట్‌లో చనిపోయిన కుటుంబానికి “రెడ్డిఖానాపూర్ సేవ సమితి” తరుపున 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190

# రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్య సిబ్బంది

వాస్తవం : మంథని




మంథని నియోజకవర్గ కేంద్రంలోని సర్కారు దవాఖాన పేరు గొప్ప ఊరు దిబ్బగా మారిపోయింది.సరైన వైద్య సౌకర్యాలు,సదుపాయాలు లేని నిరుపయోగమైన ఆసుపత్రిగా కొనసాగుతున్నది.ఏ చిన్న రోగం,నొప్పితో ఆసుపత్రికి వెళ్లినా ఇక్కడి వైద్య సిబ్బంది గోదావరిఖని,పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రులకు రెఫర్ చేసి చేతులు దులుపుకుంటున్నారు.రోగుల పట్ల దురుసుగా,అమర్యాదగా ప్రవర్తిస్తూ భయాందోళనకు గురి చేస్తున్నారనే విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి.నిరుపేదలు జబ్బుల బారినపడి ఆసుపత్రికి వెళితే చేదు అనుభవాలే ఎదురవుతున్నాయని రోగులు,రోగుల బంధువులు వాపోతున్నారు.పాలకుల అలసత్వం,వైద్యశాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం మూలంగా మంథని ప్రభుత్వ ఆసుపత్రి అప్రతిష్టను మూటగట్టుకుంటున్నది.రోగులతో,రోగుల బంధువులతో మర్యాదగా మాట్లాడి,ధైర్యం చెప్పాల్సిన వైద్య సిబ్బంది వారితో దురుసుగా ప్రవర్తించి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇక్కడి వైద్య సిబ్బంది పనితీరు,ప్రవర్తన మంత్రికి కళంకం అంటగడుతున్నాయి.మాటలతో రోగులకు స్వాంతన చేకూర్చాల్సిన వైద్య సిబ్బంది దురుసు ప్రవర్తన పట్ల విసుగుచెంది రోగులు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించే పరిస్థితిని సృష్టిస్తున్నారు."నేను రాను బిడ్డ సర్కారు దవాఖానకు"అనే నానుడి మంథని నియోజకవర్గ కేంద్రంలోని మంత్రి ఇలాఖాగా చెప్పుకునే మంథని ప్రజల పట్ల నిరూపణ అవుతున్నది.పేదలంటే,ఆసుపత్రికి వచ్చే రోగులంటే ఆసుపత్రి సిబ్బందికి ఎందుకింత నిర్లక్ష్యమో పాలకులకే తెలియాలి.జిల్లా కేంద్రం పెద్దపల్లి,పారిశ్రామిక ప్రాంతం గోదావరిఖనిలో రోగులకు స్వస్థత చేకూర్చి, అరుదైన శస్త్ర చికిత్సలు విజయవంతంగా చేసి ఒకవైపు ప్రజల, ప్రభుత్వ మన్ననలు పొందుతున్న ప్రస్తుత తరుణంలో మంథని ఆసుపత్రి పనితీరు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నది.మంథని ఎమ్మెల్యే,తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని,వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వీడేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.


సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠాకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను
విలేకర్లు కావలెను


వివరాలకు..
9618616110
8074124190
వాస్తవం డెయిలీ.ఇన్
డిజిటల్ పత్రిక
ఉన్నది ఉన్నట్లుగా


# పిల్లలు పనిలో వద్దు..బడిలోనే ముద్దు

**పిల్లలు బడికెళ్లకుండా..**

**బయట తిరిగితే ఆపరేషన్ స్మైలు 1098 కి కాల్ చేయాలి**

**బెల్లంపల్లి సబ్ డివిజనల్ ఇంచార్జ్ ఎన్. శ్రీనివాస్**

**వాస్తవం : మందమర్రి**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో శనివారం ఆపరేషన్ స్మైల్‌ను నిర్వహించారు.ఈ సందర్భంగా.. ఆపరేషన్ స్మైలు ప్రోగ్రాంపై ..బెల్లంపల్లి సబ్ డివిజనల్ ఇంచార్జ్ ఎన్.శ్రీనివాసును వాస్తవం ప్రతినిధి వివరణ కోరగా.. ఆయన ఇలా చెప్పుకొచ్చారు. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి సబ్ డివిజన్లో ఉన్న మందమర్రి ,బెల్లంపల్లి ,కన్నెపల్లి, నెన్నెల్, కోటపల్లి ,తాండూర్, కాసిపేట మండలాలు అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాలలో..బడికి వెళ్లే పిల్లలు, బడికి వెళ్లకుండా బయట కనిపిస్తే ఆపరేషన్ స్మైల్ టీంకు సమాచారం ఇవ్వాలని చెప్పుకొచ్చారు. పట్టణ ప్రజలకు బాల కార్మిక వ్యవస్థ అదే విధంగా ఆపరేషన్ స్మైల్ ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేస్తూ.. ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ.. చిన్న పిల్లల్ని పనిలో పెట్టుకో పెట్టుకోవడం చట్టరీత్య నేరం అంతేకాకుండా ప్రభుత్వం లక్షల రూపాయల జరిమాణాలు విధిస్తారని తెలియజేశారు. పిల్లలు బడిలోనే ఉండాలనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నంలోభాగంగా ..శనివారం మందమర్రి పట్టణంలోని మార్కెట్ బస్టాండు ప్రాంతంలో ఉన్న బస్ స్టేషన్లలో,షాపింగ్ మాల్లు ,జి – మార్ట్‌లలో..దుకాణాలు,హెూటల్లలో విస్తృతంగా..తనిఖీలు చేపట్టారు.బాల కార్మికులు,అనాధ పిల్లలు అనుమానస్పదంగా వీధులలో తిరుగుతున్న పిల్లలు కనిపిస్తే సమాచారం ఇవ్వాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 1, వ తారీకు నుండి 31 వరకు 6 సంవత్సరాల వయస్సు నుండి 14 ఏళ్ల మధ్య బడి ఈడు పిల్లలు,బడి మధ్యలో మానేసి,కిరాణా షాపులలో, హెూటళ్లలో,మెకానిక్ షెడ్లలో..లారీల మీద క్లీనర్లుగా పని చేసే బాల కార్మికులు ఎవరైనా పనిచేస్తున్నట్లయితే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. జనవరి 1 నుండి ఇప్పటివరకు.. బెల్లంపల్లి, కాసిపేట్ మండలాల నుండి 13 మంది బడికి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉంటున్న అబ్బాయిలు ,3 అమ్మాయిలను గుర్తించి,వారిని పాఠశాలకి తిరిగి పంపామన్నారు. ఎవరైనా.. మీ చుట్టుపక్కల ప్రాంతంలో బడికి వెళ్లకుండా ..ఇంటి వద్దనే ఉండడం లేదా ఇంటి నుండి తప్పిపోయి అడ్రస్ తెలియక బయట (రోడ్డుపైన) తిరుగుతున్నట్లయితే.. ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్ 1098 లేదా 100 కి ఫోన్ చేయాలని కోరారు.ఈ ప్రోగ్రాం 2026 జనవరి 1 నుండి 31 వరకు కార్యక్రమం నిరంతరంగాకొనసా గుతుందని తెలిపారు.ప్రోగ్రాంలో ముఖ్య సభ్యులుగామం





దమర్రి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ తాజుద్దీన్, ఏఎస్ఐ రవి,హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య,హెడ్ కానిస్టేబుల్ స్వప్న,చైల్డ్ లేబర్ డిపార్ట్మెంట్ అధికారి సౌజన్యలు పాల్గొన్నారు.


జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190


# బస్సును పునరుద్ధరించాలి



వాస్తవం : దౌల్తాబాద్

దుబ్బాక నుండి తిరుమలాపూర్,వడ్డేపల్లి, బేగంపేట్ మీదుగా సికింద్రాబాద్ వెళ్లే బస్సు పున ప్రారంభించాలని దుబ్బాక డిపో మేనేజర్ కి దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పదాల రాములు,తిర్మలాపూర్ సర్పంచ్ బండారు లాలు వినతి పత్రం అందజేశారు.గతంలో నడచిన బస్సు వివిధ కారణాలతో రద్దు చేసారని,దీనితో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ సంక్రాంతి తరువాత నుండి బస్సు నడుపుతామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నా రెడ్డి అంగడి లింగం తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్,ఉప సర్పంచ్‌లను సన్మానించిన మున్నూరు కాపు సంఘం



వాస్తవం : దౌల్తాబాద్

దౌల్తాబాద్ సర్పంచ్ అనురాధ రమేష్, ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ లను మున్నూరు కాపు సంఘం సభ్యులు సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని, గ్రామానికి ఎల్లవేళలా అండగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు ఆది శివ రాములు, రామకృష్ణయ్య, పెద్ద వెంకన్న, సత్యనారాయణ,నాగ భైరవయ్య,వెంకన్న,శ్రీనివాస్,కృష్ణ,మహేష్, నర్సింలు,రాజు,బాల్ రెడ్డి,ప్రతాప్,శ్రీనివాస్,రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## దళితుల జోలికొస్తే సహించం



వాస్తవం : జైపూర్

జైపూర్ మండలం ఇందారంలో దళితులను దూషించిన వారిని అరెస్టు చేయాలని స్థానిక దళిత సంఘం నాయకులు కోరారు.శనివారం స్థానిక గ్రామాని చెందిన కొందరి అనుచిత వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా దళితులు పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు ఓటములు ముచ్చటింపులో దళితులను దూషించారని ఆరోపించారు. వారు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు.దళితుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని, కుల వివక్షను వ్యతిరేకించారు.ఫిర్యాదు చేసిన వారిలో ఆసంపెల్లి మల్లేష్,చిప్పకుర్తి వెంకన్న,లింగయ్య,కిషోర్,శివ, సూర్య,మనోహర్,అభి,రాజుకుమార్,రాము ఉన్నారు.

# అడవుల సంరక్షణతో మానవాళి మనుగడ సాధ్యం

**అడవులకు నిప్పుతో భవిష్యత్తు తరాలకు పెనుముప్పు**

**అడవుల్లో సంఘవిద్రోహ శక్తుల సమాచారం ఇవ్వండి**

**పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి**

**గజ్వేల్ అటవీ అధికారి పవన్ కుమార్**



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

అడవుల సంరక్షణతోనే మానవాళి మనుగడ సాధ్యపడుతుందని గజ్వేల్ అటవీ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు.అడవుల సంరక్షణపై శనివారం కోమటి బండతో పాటు వివిధ గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణపై యువత, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండడంతో పాటు వాటి సంరక్షణ కోసం తమకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా వివిధ కారణాలతో అడవులకు నిప్పు పెడుతుండగా, అది ఎంత మాత్రం శ్రేయస్కరం కాదని హెచ్చరిస్తూ అడవుల్లో నివసించే జంతుజాలం,పశుపక్షాదులు,క్రిమి కీటకాదులు మృత్యువాత పడనున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా అడవుల్లో సంఘవిద్రశక్తుల కార్యకలాపాలకు అవకాశం ఇవ్వొద్దని చెప్పారు.భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని మెరుగైన వాతావరణం కోసం పర్యావరణాన్ని కాపాడుకుందామని, సంక్రాంతి పండగ సందర్భంగా కైట్ పండుగలో నిషేధిత మాంజా వినియోగించొద్దని స్పష్టం చేశారు. ముఖ్యంగా అడవుల్లో మంటలు వ్యాపించకుండా ఫైర్ లైన్లు ఏర్పాటు చేస్తుండగా, అగ్ని ప్రమాదాలపై సమాచారం ఇవ్వాలని అన్నారు. అటవీ ప్రాంతాలపై అటవీ అధికారుల నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు. అటవీ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని,దీనిని దృష్టిలో పెట్టుకొని ఆడువులను సంరక్షిస్తూ పెంపుదలకు సహకరించాలని పేర్కొన్నారు.అయితే అడవుల సమీప గ్రామాల ప్రజలు చెత్తాచెదారానికి నిప్పు పెట్టొద్దని, బీడీలు, సిగరెట్లు ఆర్పకుండా అడవుల్లో వేయొద్దని వివరించారు.

# రౌడీ షీటర్స్,హిస్టరీ షీటర్స్‌ల కదలికలపై ప్రత్యేక నిఘా

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**జిల్లా వ్యాప్తంగా రాత్రి సమయాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన పోలీసులు**

**ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు**





వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో నేర ప్రవృత్తి కలిగిన రౌడీ షీట్లు,హిస్టరీ షీట్లు ఉన్న వారిపై పోలీస్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారి ప్రస్తుత కార్యకలాపాలు,కదలికలపై ఆరా తీసి కౌన్సిలింగ్ నిర్వహించి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సత్ప్రవర్తన దిశగా అడుగులు వేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే సూచించారు. అనుమానితులపై ఏ కాలంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.... అసాంఘిక కార్యకలాపాలతో భయభ్రాంతులకు గురిచేస్తూ ప్రజా జీవనానికి విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పని హెచ్చరించారు.రౌడీ షీటర్స్,హిస్టరీ షీటర్స్‌ల కదలికలపై నిరంతరం నిఘా ఉంటుందని,ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని,నేరాలకు దూరంగా ఉండటంతో పాటు సత్ప్రవర్తనతో మెదులుతున్న వారిని గుర్తించి షీట్స్ ను తొలగించడం జరుగుతుందన్నారు. పోలీస్ అధికారులు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్ హాజరు కావాలని లేని పక్షంలో వారిని బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు.శాంతియుత వాతావరణానికి భంగం కలిగించేలా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని,ఏదైనా నేరానికి పాల్పడిన వారు ఎంతటివారైనా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదన్నారు.

# న్యాయవాదులు,కోర్టు సిబ్బందికి క్రికెట్ పోటీలు

**బిటాస్ వేసి క్రీడలను ప్రారంభించిన సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్**



వాస్తవం: వేములవాడ

వేములవాడ కోర్టులో విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులు,కోర్టు సిబ్బంది,కోర్టు కానిస్టేబుల్ లకు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం ఆదేశానుసారం సాంస్కృతిక క్రీడల కార్యదర్శి గుజ్జె మనోహర్ నేతృత్వంలో శనివారం క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు.ఈ క్రికెట్ పోటీలను వేములవాడ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు.ఈ క్రీడల్లో కోర్టు సిబ్బంది కోర్టు కానిస్టేబులు ఒక జట్టుగా, న్యాయవాదులు ఒక జట్టుగా ఏర్పడి క్రికెట్ ఆడారు. ఎంతో రసవత్తరంగా సాగిన క్రికెట్ ఆటను సీనియర్ సివిల్ జడ్జి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు వీక్షించారు. క్రీడాకారులకు సీనియర్ సివిల్ జడ్జి టీషర్టులను అందించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి నాగుల సత్యనారాయణ,నేరెళ్ల తిరుమల గౌడ్ విద్యాసాగర్ రావు శ్రీనివాస్ జనార్దన్, క్రాంతి కుమార్, సుధాకర్ రెడ్డి,పొత్తూరి అనిల్ కుమార్దివాకర్, పాల్గొన్నారు.